డా॥ వై.ఎస్.ఆర్.

# రైతు భరోసా

వ్యవసాయ, ఉద్యాన, మరియు పట్టు పరిశ్రమ రైతుల సచిత్ర మాస పత్రిక

సంపుటి - 02 సంచిక - 05 నవంబర్ 2021 పేజీలు - 44

## రబీ రైతుకు అండగా బృహత్ కార్యాచరణ



అపరాలు, చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం





7,463 పొలంబడుల నిర్వహణ లక్ష్యం



రూ.83.22 కోట్ల సబ్సిడీతో విత్తన పంపిణీ



ఆర్బీకేలలో ఖరీఫ్ పంటల కొనుగోలు



శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి
గౌ. ముఖ్యమంత్రి వర్యులు, ఆంధ్రప్రదేశ్.



శ్రీ కురసాల కన్నబాబు
వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు
ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్

# మీకు తెలుసా... ?

## డి.ఎ.పి. ఎరువుతో పోలిస్తే కాంప్లెక్స్ ఎరువులలో పంటకు పోషకాల లభ్యత ఎక్కువ



**పంట పెరుగుదల దశలో భాస్వరం కన్నా నత్రజని, పొటాష్ పోషకాల అవసరం ఎక్కువ**

- డి.ఎ.పి. ఎరువులో నత్రజని, భాస్వరం, మాత్రమే లభ్యమవుతాయి.
- కాంప్లెక్స్ ఎరువులలో నత్రజని, భాస్వరం పోషకాలతో పాటుగా పొటాష్,గంధకం వంటి ఇతర పోషకాలు కూడా పొందవచ్చును.
- కాంప్లెక్స్ ఎరువులలోని పొటాష్, గంధకం వంటి పోషకాల వల్ల నాణ్యత పెరిగి, చీడపీడలు తగ్గి, పంట దిగుబడులు పెరుగుతాయి.
- సమతుల ఎరువుల వినియోగం వలన నేల ఆరోగ్యం బాగుపడుతుంది
- అందువల్ల పంటలకు సిఫార్సు చేసిన కాంప్లెక్స్ ఎరువులు వాడటం శ్రేయస్కరం.




**సమతుల్యంగా పోషకాలని వాడుదాం... పంటల దిగుబడులను పెంచుకుందాం.**



**గమనిక:**

డి.ఎ.పి. ఇచ్చే పోషకాలు ఇతర కాంప్లెక్స్ ఎరువులలోనూ లభ్యమవుతాయి, కనుక రైతులు కేవలం డి.ఎ.పి. పై ఆధారపడకుండా కాంప్లెక్స్ ఎరువుల రూపంలో పంటకు కావలసిన పోషకాలను అందించవచ్చు.

మరింత సమాచారం కోసం 155251 కు కాల్ చెయ్యండి లేదా మీ దగ్గర లో వున్న RBK ను సంప్రదించండి.






ప్రధాన సంపాదకులు
**శ్రీ హెచ్. అరుణ్‌కుమార్,** ఐ.ఏ.ఎస్.
వ్యవసాయ కమీషనర్



సంపాదకులు
**శ్రీమతి డి. ప్రమీల**
డైరెక్టర్, ఆత్మ

కార్యనిర్వాహక సంపాదకులు
**శ్రీ. వి. హరగోపాలరాజు**

సహాయ సంపాదకులు
**శ్రీ ఎన్.సి.హెచ్. బాలు నాయక్,** డిడిఎ
**డా॥ బి.ఎస్. శ్రీనివాసాచార్యులు,** డిడిఎ ఇన్‌చార్జ్
**శ్రీ జె. వెంకటరావు,** ఎడిఎ
**శ్రీ కె. ఆంజనేయ కుమార్,** ఎఒ

*రచనలు పంపాల్సిన చిరునామా :*
వ్యవసాయ కమీషనర్ వారి కార్యాలయం
చుట్టుగుంట, పాత మిర్చియార్డు, గుంటూరు
E-mail : mediaproductionap@gmail.com

డా. వైఎస్ఆర్ రైతు భరోసా సంచిక డిజిటల్ ఎడిషన్
apagrisnet.gov.in అందుబాటులో ఉంది

## విషయసూచిక

నవంబర్ – 2021

సంపాదకీయం

| | | |
|---|---|---|
| 1. | రైతుల కళ్ళలో దీపావళి కాంతులు | 5 |
| 2. | నాణ్యమైన విత్తనంతో భరోసా... భద్రత | 7 |
| 3. | ఆర్బీకేల్లోనే ఖరీఫ్ పంట కొనుగోళ్ళు | 9 |
| 4. | ఈ–క్రాప్, సామాజిక తనిఖీ సవరణకు అవకాశం | 10 |
| 4. | రబీకి అనువైన వరి వంగడాలు– లక్షణాలు | 11 |
| 5. | అపరాల సాగులో మెళకువలు | 13 |
| 6. | జొన్నలో అధిక దిగుబడులకు సస్యరక్షణ చర్యలు | 15 |
| 7. | వివిధ పంటలలో వైరస్ తెగుళ్ళు – నివారణ | 17 |
| 8. | ప్రత్తిలో గులాబి రంగు పురుగు – సమగ్ర యాజమాన్య చర్యలు | 19 |
| 10. | టూకీగా | 21 |
| 11. | చిత్రమాలిక | 22 |
| 9. | క్యాబేజీ, కాలిఫ్లవర్ సాగు | 24 |
| 12. | టమోటాలో సూది పురుగు– యాజమాన్యం | 26 |
| 13. | చిలగడ దుంపలో మేలైన రకములు – వాటి వివరములు | 28 |
| 14. | పందిరి దొండ సాగుతో లాభాలు | 30 |
| 14. | రైతు విజయగాథ : పొలంబడితో వరిలో అధిక దిగుబడి | 31 |
| 15. | డిసెంబరు మాసంలో డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం – రైతుల సలహా కేంద్రం ద్వారా ఫోన్ – ఇన్ కార్యక్రమాల వివరాలు | 32 |
| 17. | పంట వంగడాల పరిరక్షణ రైతు హక్కుల చట్టం | 34 |
| 19. | సమీకృత రైతు సమాచార కేంద్ర వాట్సప్ నెంబర్లకు వచ్చిన రైతుల సందేహాలు – సమాధానాలు | 37 |
| 20. | సందేహాలు – సమాధానాలు | 39 |
| 21. | సమీకృత రైతు సమాచార కేంద్రానికి రైతులు తరచూ అడిగే ప్రశ్నలు | 41 |
| 22. | సమీకృత రైతు సమాచార కేంద్రంపై రైతుల స్పందన | 42 |

డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా సచిత్ర మాసపత్రిక సంవత్సర చందా – రూ.300/–
పంపాల్సిన చిరునామా : ది ఎడిటర్, వ్యవసాయ కమీషనర్ వారి కార్యాలయం
చుట్టుగుంట, పాత మిర్చియార్డు, గుంటూరు



సంపాదకీయం

# రబీ రైతుకు అండగా బృహత్ కార్యాచరణ

రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గాలి. ఆరోగ్యకరమైన పంట పండించాలి. మేలైన దిగుబడి రావాలి. కష్టానికి తగ్గ గిట్టుబాటు ధర రావాలి. ఇవే లక్ష్యాలుగా రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకెళ్తోంది.

ప్రకృతి కరుణించింది... ప్రభుత్వ ప్రోత్సాహం తోడైంది... ఇనుమడించిన ఉత్సాహంతో రైతులు ఖరీఫ్ పంట కాలాన్ని పండుగలా ముగించారు. ఇదే ఆనందంతో రబీ పంటల సాగుకు సిద్ధమవుతున్న అన్నదాతలకు ప్రభుత్వం రాయితీ విత్తనాలు, నాణ్యమైన పురుగు మందులు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో పంపిణీ చేయడానికి సిద్ధం చేస్తోంది.

విత్తు నుంచి విక్రయం వరకూ ఏకీకృత సేవల కేంద్రాలుగా నిలుస్తున్న రాష్ట్రంలోని 10,778 రైతు భరోసా కేంద్రాలు రబీ అవసరాలు తీర్చేందుకు వనరులు సమకూర్చుకుంటున్నాయి.

పరిమిత పెట్టుబడి, లాభదాయక పంటల సాగు, జల వనరుల సద్వినియోగం, పంట మార్పిడి ప్రయోజనాలపై రైతు భరోసా కేంద్రాలు, మండల, డివిజన్, జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండళ్ళు రైతులను చైతన్య పరుస్తున్నాయి. సుస్థిర ఆదాయం లక్ష్యంగా దిశానిర్దేశం చేస్తున్నాయి.

రాష్ట్రంలోని మూడు ముఖ్య ప్రాంతాలు, జిల్లాలు, నేలలు, వాతావరణం, నీటివనరుల లభ్యత ఆధారంగా ప్రభుత్వం రబీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. తక్కువ పెట్టుబడితో స్వల్ప వ్యవధిలో అధిక దిగుబడినిచ్చే అపరాల సాగును ప్రోత్సహించడం, బోర్ల కింద మార్కెట్లో లాభదాయకం కాని వరి రకాల సాగు నుంచి రైతులను పంట మార్పిడి వైపు మళ్ళించడం, చిరుధాన్యాలు, నువ్వులు, వేరుశనగ వంటి పంటలను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**సబ్సిడీ విత్తన ప్రణాళిక :** చిరుధాన్యాల సాగుని ప్రోత్సహించేందుకు జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద శనగలు, ఉలవలు, వేరుశనగ, నువ్వులు వంటి పది రకాల విత్తనాలు దాదాపు 4.14 లక్షల క్వింటాళ్ళు పంపిణీకి సిద్ధం చేసింది. వీటిపై క్వింటాలుకు 25 నుంచి 50 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఇందుకోసం ప్రభుత్వం రూ.83.22 కోట్లు వ్యయం భరిస్తోంది. రైతుభరోసా కేంద్రాల్లో 25 శాతం సబ్సిడీపై శనగల పంపిణీ ఇప్పటికే ప్రారంభమైంది.

జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద నూనె గింజల సాగు ప్రదర్శనా క్షేత్రాలను క్లస్టర్ల వారిగా ప్రోత్సహిస్తారు. గతంలో వరి పండించే ప్రాంతాల్లో అపరాల సాగు చేసేవారు. 2019 నుంచి నూనె గింజల సాగును ప్రోత్సహిస్తున్నాం. ఇందులో భాగంగా రబీ 21-22 కాలంలో 941 క్లస్టర్ ప్రదర్శనా క్షేత్రాల ద్వారా 18,820 హెక్టార్లలో వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆవాల సాగు చేయించాలని లక్ష్యంగా నిర్దేశించారు. వేరుశనగ సాగుకి గరిష్టంగా హెక్టారుకు రూ. 10 వేలు ప్రోత్సాహంగా ఇస్తారు. అలాగే నువ్వులుకి రూ. 3 వేలు, ఆవాలుకి రూ. 3 వేలు పొద్దు తిరుగుడు సాగుకి హెక్టారుకు రూ. 4 వేలు ఇస్తారు.

అలాగే రబీ 21-22 కాలానికి రాష్ట్రంలోని 13 జిల్లాల్లో వరి, మొక్కజొన్న, జొన్న, సజ్జ, పొద్దుతిరుగుడు విత్తనాలు 17,337 క్వింటాళ్ళు రైతుభరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తారు. అంతేకాకుండా యూరియా, డిఏపీ, ఎంఓపీ, కాంప్లెక్సు ఎరువులు 23.44 లక్షల మెట్రిక్ టన్నులు సిద్ధం చేస్తున్నారు.. అంతేగాక ఏపీ ఆగ్రోస్ నోడల్ ఏజన్సీగా 1200 మెట్రిక్ టన్నుల పురుగు మందులు ఆర్బీకేల్లో పంపిణీ చేస్తారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గారు గత జులైలో ప్రారంభించిన 70 నియోజకవర్గ స్థాయి అగ్రి ల్యాబ్స్ సేవలు రైతులకు పూర్తిగా అందుబాటులోకి వచ్చాయి.

**విస్తృతంగా పొలంబడి :** మేలైన అధిక దిగుబడులు లక్ష్యంగా రైతులను చైతన్య పరిచేందుకు 'సాధనతో సత్ఫలితాలు' సాగించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 7,463 పొలంబడి కార్యక్రమాలు నిర్వహిస్తారు. డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద రబీలో 20 పంటలను గుర్తించారు. ఖరీఫ్‌లో ఏ విధంగా ఈ క్రాప్ ఆధారంగా పంటల బీమా నమోదు చేశారో అదే విధంగా ఇప్పుడు కూడా నమోదు చేస్తారు.

# రైతుల కళ్ళలో దీపావళి కాంతులు




రైతుల కోసం ప్రత్యేకంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకేలు) వ్యవస్థ వ్యవసాయ రంగంలో గొప్ప మార్పులను తెచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గారు పేర్కొన్నారు. ఆర్బీకేల ద్వారా రైతుల చేయి పట్టుకుని నడిపే గొప్ప వ్యవస్థను నెలకొల్పి స్పష్టమైన మార్పు తెచ్చామన్నారు. గతంలో రైతుల ఆత్మహత్యల పరిశీలనకు కేంద్ర బృందాలు వచ్చేవని, ఇప్పుడు రైతు భరోసా కేంద్రాలను చూసేందుకు ఇతర రాష్ట్రాలు, కేంద్రం నుంచి బృందాలు వస్తున్నాయని, ఇది మన కళ్ళ ముందే కనిపిస్తున్న గొప్ప మార్పు అని గుర్తుచేశారు. కరోనా సవాల్ విసిరినా రైతుల కోసం అడుగులు ముందుకేస్తూ అండగా నిలిచామన్నారు. వ్యవసాయం పండుగలా కొనసాగాలని మనసారా కోరుకుంటున్నా. రైతుల కళ్ళలో దీపావళి కాంతులు ముందుగానే చూడాలని కాంక్షిస్తూ మూడు పథకాల నిధులను ఇప్పుడే విడుదల చేస్తున్నామని చెప్పారు. తన క్యాంపు కార్యాలయం నుండి వైఎస్సార్ రైతు భరోసా – పిఎం కిసాన్. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాల లబ్దిదారుల ఖాతాల్లో దాదాపు రూ. 2,190 కోట్లు కంప్యూటర్‌లో బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఆ వరాలు ఇలా ఉన్నాయి.

## రైతన్నల కళ్లలో ముందే దీపావళి వెలుగులు

ఈరోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. రైతు భరోసా ద్వారా దాదాపు 50.37 లక్షల మంది రైతు కుటుంబాలకు వరుసగా మూడో సంవత్సరం అక్టోబరులో ఇవ్వాల్సిన డబ్బులను జమ చేస్తున్నాం. రైతు భరోసా క్రింద గత ఆగష్టులో విడుదల చేసిన డబ్బులతో కలిపి ఇప్పుడు అందిస్తున్న ఈ సాయం రూ. 2,052 కోట్లు ఇస్తున్నాం. రైతులకు మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని వందకు వంద శాతం నెరవేరుస్తూ వచ్చామని రైతు బిడ్డగా, మీ బిడ్డగా గర్వంగా తెలియజేస్తున్నా..

## కౌలు రైతులకు సైతం రైతు భరోసా..

ఈ రెండున్నరేళ్లలో ఒక్క రైతు భరోసా పథకానికే దాదాపుగా రూ. 18.777 కోట్లు ఇవ్వగలిగాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా సొంత భూమిని సాగు చేస్తున్న రైతులతో పాటు అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూములు సాగుచేసుకుంటున్న రైతులకు కూడా ఏటా రూ. 13,500 చొప్పున రైతు భరోసా కింద అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనది. కౌలుదారులు అటవీ భూములు సాగు చేస్తున్న 82.251 మందితో పాటు భూమి లేని ఎస్.సి.,

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

ఎస్.టి., బి.సి, మైనారిటీ వాస్తవ (కౌలు) సాగుదారులు 68,737 మంది లబ్ధి పొందుతున్నారు.

**వైఎస్సార్ సున్నా వడ్డీ..**

వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద 6.67 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో ఈరోజు రూ.112.70 కోట్లను సున్నా వడ్డీ రాయితీని జమచేస్తున్నాం ఇ-క్రాప్ డేటా ఆధారంగా రూ. లక్షలోపు పంట రుణం తీసుకుని సకాలంలో అంటే సంవత్సరం లోపు తిరిగి చెల్లించిన రైతులకు, కౌలు రైతులకు వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం కింద వారు కట్టిన మొత్తం వడ్డీని తిరిగి వారి ఖాతాల్లోకి జమ చేస్తున్నాం. మన ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి సున్నా వడ్డీ కింద రూ.1,674 కోట్లు ఇచ్చాం. ఇందులో గత సర్కారు సున్నా వడ్డీ కింద ఎగ్గొట్టిన బకాయిలు రూ.1,180 కోట్లు కూడా రైతుల కోసం మనమే చిరునవ్వుతో చెల్లిస్తున్నాం.

**కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు..**

వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద ఈ రోజు 1,720 రైతు గ్రూపులకు అంటే ఒక్కో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్‌కు వారు కొన్న యంత్రాలకు రూ. 25.55 కోట్ల సబ్సిడీని వారి ఖాతాల్లోకి జమ చేస్తున్నాం. దీని ద్వారా రైతులు నిర్దేశించిన సరసమైన అద్దెకేయంత్ర సేవలు వారికి అందుబాటులోకి వస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2,134 కోట్ల వ్యయంతో రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా 10,750 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. వరి ఎక్కువగా సాగయ్యే గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మండలానికి అదనంగా ఐదు చొప్పున 1,035 కంబైన్డ్ హార్వెస్టర్లతో కూడిన క్లస్టర్ స్థాయి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను (సీహెచ్‌సీలను) అందుబాటులోకి తెస్తున్నాం. హెచ్ఆర్ వ్యవస్థ కూడా తెచ్చేలా మార్పులు జరుగుతున్నాయి. సహకార వ్యవస్థలో పీఏసీల నుంచి ఆప్కాబ్ వరకు అన్నింటినీ పూర్తిగా ఆధునీకరిస్తున్నాం.

**29 నెలల్లో రైతుల కోసం ఎన్నెన్నో...**

- 9,160 మంది బ్యాంకింగ్ కరస్పాండెంట్లను ఆర్బీకేల్లో కూర్చొబెట్టాం. త్వరలో మిగిలిన ఆర్బీకేల్లో కూడా ఈ సేవలు అందుబాటులోకి తెచ్చేలా బ్యాంకులతో చర్చిస్తున్నాం.
- కరోనా సవాల్ విసిరినప్పటికీ మరింత బాధ్యతగా అడుగులు ముందుకు వేస్తున్న రైతు పక్షపాత ప్రభుత్వమిది. కరువుసీమలో సైతం ఈరోజు నీరు పుష్కలంగా అందుబాటులో ఉండటంతో రైతన్నలు సంతోషంగా సాగు పనుల్లో నిమగ్నమయ్యారు.
- రైతులు నష్టపోకూడదని మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ తెచ్చాం. మద్దతు ధర రాక పొగాకు రైతులు ఇబ్బంది పడుతుంటే కొనుగోళ్ళలో జోక్యం చేసుకుని బాసటగా నిలిచాం. ఆర్బీకే స్థాయిలో సీఎం యాప్ (కంటిన్యూస్ మానిటరింగ్ ఆన్ అగ్రికల్చర్ ప్రైస్ అండ్ ప్రొడ్యూస్) అందుబాటులోకి తెచ్చాం. కేంద్రం పరిధిలో లేని మరో 7 పంటలకు కనీస మద్దతు ధరలు కల్పించాం.
- రైతు భరోసా కేంద్రాలను వన్ స్టాప్ సెంటర్లు (అన్ని అవసరాలు తీర్చే) తీర్చిదిద్దాం.
- వ్యవసాయ సలహా మండళ్ళ ఏర్పాటు ద్వారా రైతులకు అన్ని విధాలుగా సలహాలు, సూచనలు ఇచ్చి... ప్రతి అడుగులో తోడుగా నిలుస్తున్నాం.
- ఇ-క్రాపింగ్ ద్వారా పంటల బీమా, పంటల రుణాలపై సున్నా వడ్డీ, పంటల కొనుగోలు లాంటివి పారదర్శకంగాజరిగేలా చర్యలు తీసుకున్నాం.
- కొత్తగా వ్యవసాయ కళాశాలలు, వ్యవసాయ, పాలిటెక్నిక్ కళాశాలలు మంజూరుచేస్తూ మార్కెటింగ్ వ్యవస్థలో ఏఎంసీలను కూడా ఆధునికీకరణ చేస్తున్నాం. వాటిలో కూడా నాడు-నేడు ద్వారా మార్పులు తీసుకొచ్చే దిశగా అడుగులు వేస్తున్నాం.
- రాష్ట్రంలో దాదాపు 18.7 లక్షల మంది రైతులకు పగటిపూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి తెచ్చేందుకు ఈ రెండేళ్ళలో దాదాపు రూ. 18 వేల కోట్లు ఖర్చు చేశాం. వైఎస్సార్ ఉచిత పంటల బీమా ద్వారా 31.07 లక్షల మంది రైతులకు రూ.3,716 కోట్లు అందించగలిగాం ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నాం.
- రైతులకు పాల వెల్లువ, వైఎస్సార్ జలకళ ఆక్వా రైతులకు కరెంట్ సబ్సిడీ ద్వారా తోడుగా నిలిచాం.

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# నాణ్యమైన విత్తనంతో భరోసా... భద్రత

దేశంలో తొలిసారి ఏ.పీ.లో విత్తన పాలసీ... వెయ్యి గ్రామాల్లో ఫౌండేషన్... సర్టిఫైడ్, హైబ్రీడ్ విత్తన తయారీ




అన్నదాతకు మరింత భరోసా ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసింది. దేశంలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నూతన విత్తన విధానం (సీడ్ పాలసీ) తీసుకొచ్చింది. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా జన్యుపరంగా అభివృద్ధి చేసిన నాణ్యమైన, ధ్రువీకరించిన విత్తనాన్ని సకాలంలో రైతులకు అందజేయడమే ఈ విధానం లక్ష్యం. తద్వారా రైతన్నకు భరోసా, భద్రత లభించనుంది. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో 92.45 లక్షల ఎకరాల్లో, రబీ సీజన్‌లో 58.65 లక్షల ఎకరాల్లో వ్యవసాయ పంటలు.. 44.60 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవు తున్నాయి. వ్యవసాయ పంటలకు 22.81 లక్షల క్వింటాళ్ళు, పత్తి, మొక్కజొన్న, జొన్న, సజ్జ పంటలకు 72 వేల క్వింటాళ్ళు, ఉద్యాన పంటలకు సంబంధించి కూరగాయలు, మిరప పంటలకు 1.20 లక్షల క్వింటాళ్ళు కలిపి మొత్తం 24.73 లక్షల క్వింటాళ్ళు విత్తనం అవసరం 9.20 లక్షల క్వింటాళ్ళ విత్తనాలను ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ, 11.83 లక్షల క్వింటాళ్ళు ప్రైవేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తుంటే 3.13 లక్షల క్వింటాళ్ళు విత్తనాలను రైతు సంఘాలు తయారు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ఏటా రూ.1400 కోట్ల నుంచి రూ.1500 కోట్ల విలువైన విత్తన వ్యాపారం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) ఫలితంగా రైతుల విత్తన కష్టాలకు తెరపడింది. దీనికి తోడు విత్తన పాలసీ వల్ల మరింత మేలు జరగనుంది.

## రైతుల భాగస్వామ్యంతో విత్తనోత్పత్తి

ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా ప్రస్తుతం 450 గ్రామాల్లో 2 వేల మంది రైతులు 15 పంటలకు సంబంధించి 5 లక్షల క్వింటాళ్ళ విత్తనోత్పత్తి చేస్తున్నారు. విత్తన పాలసీ ద్వారా కొత్తగా మరో 1,000 గ్రామాల్లో 5 వేల మంది రైతుల ద్వారా వ్యవసాయ, ఉద్యాన, పశుగ్రాస... ఇలా 20 రకాల పంటలకు సంబంధించి 12 లక్షల క్వింటాళ్ల ఫౌండేషన్, సర్టిఫైడ్, హైబ్రిడ్ విత్తనోత్పత్తి చేయబోతున్నారు.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

దశల వారీగా కనీసం 10 వేల మంది రైతుల ద్వారా 2 వేల గ్రామాల్లో 15 లక్షల క్వింటాళ్ల విత్తనోత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. విత్తనోత్పత్తిలో రైతులతో పాటు 15-20 మంది రైతులతో ఏర్పాటయ్యే రైతు సంఘాలను ప్రోత్సహించనున్నారు. తయారైన విత్తనాల నాణ్యతను నాలుగు దశల్లో ధ్రువీకరిస్తారు.

వరి, శనగలు, మినుములు, పెసలు, వేరుశనగ, జొన్నలు, మొక్కజొన్న, పత్తి మూల విత్తనాన్ని 2023-24 కల్లా 100 శాతం మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. హైబ్రీడ్ పంటల మూల విత్తనాన్ని ఏటా మార్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

ప్రస్తుతం ఉన్న 18 ప్రాసెసింగ్ యూనిట్లకు తోడు కొత్తగా 33 సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు.

సీడ్ పాలసీలో భాగంగాఏపీ స్టేట్ విత్తన పరిశోధనా, శిక్షణా సంస్థను ఏర్పాటు చేస్తున్నారు. వారణాసిలోని జాతీయ విత్తన పరిశోధన కేంద్రానికి దీటుగా దీన్ని తీర్చిదిద్దబోతున్నారు. రైతులతో పాటు వ్యవసాయ డిప్లమో, బివస్సీ అగ్రి విద్యార్థులకు విత్తన తయారీ సర్టిఫికెట్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు.

### విత్తన పాలసీ ప్రధాన లక్ష్యాలు ఇవి :

- అంతర్జాతీయ ప్రమాణాలతో జన్యుపరంగా మేలు జాతి విత్తనాల అభివృద్ధి
- రైతుల ద్వారా గ్రామ స్థాయిలోనే వ్యవసాయ, ఉద్యాన, పశుగ్రాస పంటల విత్తనోత్పత్తి
- విత్తనోత్పత్తిలో రైతులను ప్రోత్సహించడం. దశల వారీగా నూరు శాతం విత్తన మార్పిడి, విత్తన పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేయటం
- పెట్టుబడులను నియంత్రిస్తూ అధిక దిగుబడులను సాధించే వంగడాలను అందుబాటులోకి తీసుకురావడం
- నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాన్ని ఆర్‌బీకేల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచడం
- విస్తృత స్థాయిలో విత్తన పరిశోధనలు, విత్తనోత్పత్తి చేసే కంపెనీలను నియంత్రిస్తూ... వాటికి విత్తనాల సరఫరా చేసే రైతులకు భద్రత కల్పించడం
- రైతులతో పాటు ఈ రంగంలోకి వచ్చే ప్రతి ఒక్కరికి విత్తనోత్పత్తిపై అత్యుత్తమ శిక్షణ
- ఈ మేరకు ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా విత్తన పాలసీ అమలుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది



"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# ఆర్బీకేల్లోనే ఖరీఫ్ పంట కొనుగోళ్ళు

## ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రివర్యుల సూచన

పండించిన పంటలకు రైతులకు మంచి ధర అందేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళలో పోటీని పెంచడం ద్వారా రైతులకు మంచి ధర లభించేలా చూడాలని స్పష్టం చేశారు. అగ్రి, ఇన్‌ఫ్రా ప్రాజెక్టులపై ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ధరల విషయంలో రైతులకు ఎక్కడ నిరాశాజనక పరిస్థితులు ఉన్నా వెంటనే మార్కెట్లో జోక్యం చేసుకుని.. ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఆదుకునే చర్యలను దూకుడుగా చేపట్టాలని చెప్పారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బంది రాకుండా చూడాలని సూచించారు. రైతులకు అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా నిలుస్తున్న రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) పని తీరును దేశ వ్యాప్తంగా కొనియాడుతుంటే, కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, బయట మార్కెట్లో డీలర్ అమ్మే రేట్లకన్నా, తక్కువ రేట్లకే లభిస్తున్నాయని.. ధరల్లో, నాణ్యతలో ఎక్కడా మోసం లేదని అన్నారు. ఇంకా ఈ సమీక్ష వివరాలు ఇలా ఉన్నాయి.

### ఆర్‌బికేల ద్వారా ధాన్యం కొనుగోలు

రైతులు పండించిన పంటకు మంచి ధర లభించేలా ధాన్యం సేకరణ విధానాలను పటిష్టంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) స్థాయిలో ఫామ్ గేట్ వద్దే ధాన్యం కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. మోసాలు, అవినీతికి తావు లేకుండా పారదర్శక విధానంలో కొనుగోళ్ళు జరగాలని ఆదేశించారు. రైతులకు మంచి ధర దక్కేలా ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల పాత్రను తొలగిస్తున్నామని చెప్పారు. రైతులకు మేలు చేసే కొత్త విధానాన్ని సవాల్‌గా తీసుకుని అన్ని రకాలుగా సిద్ధం కావాలని అధికారులకు సూచించారు. ఆర్బీకేల స్థాయిలోనే ధాన్యం సేకరణ కేంద్రాలుండాలని సీఎం జగన్ ఆదేశించారు. తప్పిదాలు, మోసాలు జరగకుండా, వేగంగా చెల్లింపులు జరిపేందుకు వీలుగా ఇ-క్రాప్ బుకింగ్, ఈ-కేవైసీ నమోదు చేయాలని సూచించారు. వ్యవసాయ సలహా మండళ్ళు, వీఏఏలు, వలంటీర్ల ద్వారా రైతుల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని, ఆధార్ నంబర్ ఆధారంగా రైతులకు చెల్లింపులు చేయాలని ఆదేశించారు.

ధాన్యం సేకరణపై అవగాహన కల్పించేందుకు ఆర్బీకేలు, వలంటీర్ల ద్వారా ప్రతి రైతు ఇంటికి వెళ్ళి కరపత్రాలను అందజేయాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు.

ఒక్క రైతు కూడా తాను పండించిన ధాన్యం అమ్ముకునేందుకు పక్క గ్రామానికి వెళ్ళే అవసరం లేకుండా స్వగ్రామంలోనే అమ్ముకునేలా ఏర్పాట్లు చేశారు. వరి సాగయ్యే ప్రాంతాల్లో ఉన్న 8,774 ఆర్బీకేలను కొనుగోలు కేంద్రాలుగా తీర్చిదిద్దారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఆర్బీకేల్లో కొనుగోలుకు ఏర్పాట్లు చేశారు. ధాన్యం సేకరణకు నోడల్ ఏజన్సీగా ఏర్పాటు చేసిన మార్క్‌ఫెడ్, పౌరసరఫరాల శాఖ సంయుక్తంగా ధాన్యం సేకరణ చేపడతాయి. నూటికి నూరు శాతం కనీస మద్దతు ధరకే రైతు నుంచి కొనుగోలు చేస్తాయి.

### బోర్ల కింద ప్రత్యామ్నాయ సాగుకు ప్రోత్సాహకాలు

బోర్ల కింద వరిని సాగు చేసే చోట ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని, చిరుధాన్యాల (మిల్లెట్స్)తో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగు చేసేలా సూచనలివ్వాలని సీఎం చెప్పారు. ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసే రైతులకు ప్రోత్సాహకాలు కూడా ఇవ్వాలని సూచించారు. ఇలాంటి చోట ప్రాసెసింగ్ ప్లాంట్లు పెట్టాలని, తద్వారా రైతులకు అండగా నిలబడగలుగుతామని సీఎం అన్నారు.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# ఈ-క్రాప్ - సామాజిక తనిఖీ సవరణకు అవకాశం

రైతు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. ఈ-క్రాప్ నమోదు, సామాజిక తనిఖీకి ప్రదర్శించిన రైతుల జాబితాలో సవరణలకు అవకాశం కల్పించింది.

ఖరీఫ్ పంట సాగు వివరాలన్నీ ఈ-క్రాప్‌లో నమోదయ్యాయి. రైతు భరోసా కేంద్రాలలోని వి.ఎ.ఎ.లు ఈ ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. ఇందుకు సంబంధించిన జాబితాలను సామాజిక తనిఖీ కోసం ఆయా రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శిస్తున్నారు. వీటిలో ఖచ్చితత్వం, పారదర్శకత్వం కోసం రైతులకు తప్పులు, అభ్యంతరాల సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇందుకు వ్యవసాయ శాఖ యంత్రాం గానికి నిర్దిష్ట ఆదేశాలిచ్చింది. మార్గదర్శకాలు జారీ చేసింది.

వి.ఏ.ఏ.లు అందరూ తమ పరిధిలోని రైతులకు ఈ విషయంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ-క్రాప్ జాబితాలను అందరికీ కనిపించేటట్లు ఆయా కేంద్రాల్లో మూడు రోజులపాటు ప్రదర్శిస్తున్నారు. రైతుల వాటిని సరిచూసుకొని తమ అభ్యంతరాలు, ఫిర్యాదులు తెలియజేయాలి. ఈ అభ్యంతరాలు, ఫిర్యాదులను వి.ఏ.ఏ.లు ఒక ప్రత్యేక పుస్తకంలో నమోదు చేస్తారు. ఆ తరువాత విచారించి వాటిని సరిచేస్తారు. ఇలాంటి సవరణలకు మూడు పని దినాల వరకు అవకాశం ఉంటుంది. ఆర్బీకే సిబ్బంది చేసిన సవరణలు మండల వ్యవసాయాధికారి నుంచి జె.డి.ఏ. వరకు తెలిసి ఉండాలి.

జె.డి.ఏ.లు, ఏ.డి.ఏ.లు, మండల వ్యవసాయాధికారులు ఈ సవరణ ప్రక్రియ పూర్తి పారదర్శకత్వంగా న్యాయబద్ధంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షిస్తారు. ఇవన్నీ సహేతుకంగా విచారణ జరిగాయా? లేదా? అనేది కూడా నిర్ధారిస్తారు. ఖరీఫ్ పంట ఉత్పత్తుల సేకరణ ప్రారంభానికి ముందుగానే ఈ సవరణలు పూర్తి చేసి పారదర్శకంగా జరిగేలా చూస్తారు. పంటల సాగు వివరాలని ఈ-క్రాప్‌లో నమోదు అయిన తరువాత పూర్తి గణాంకాలను సరి చూసుకున్న తర్వాత అవి ఖచ్చితమని నిర్ధారించాక వీటిలో ఎటువంటి మార్పులకు అవకాశం ఉండదు. రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ ఈ-క్రాప్ రైతుల జాబితా ప్రదర్శన, సవరణలు, తప్పులు అభ్యంతరాల సవరణకు అవకాశం కల్పించే విషయమై రైతుల్లో జె.డి.ఏ.లు, ఏ.డి.ఏ.లు పూర్తి అవగాహన కల్పిస్తారు.



## ఈ-క్రాప్ అత్యంత కీలకం




ఖరీఫ్ పంట ఉత్పత్తుల కొనుగోళ్ళు మొత్తం రైతు భరోసా కేంద్రాల్లోనే జరగాలి. ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేశాం. ముఖ్యంగా రైతు సంక్షేమ పథకాలకు ఈ-క్రాప్ నమోదు గుండెకాయ లాంటిది. ఈ నమోదు విషయంలో ఆర్బీకే సిబ్బంది నిర్విరామంగా శ్రమించినందుకు నా అభినందనలు సాంకేతిక ఇబ్బందులు అధిగమించి పగలనక రాత్రనక సిబ్బంది నిర్విరామంగా కష్టపడి 80 శాతం పూర్తిచేశారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ధాన్యం సేకరణ పటిష్టంగా జరగాలి ఎటువంటి లోటుపాట్లకు తావివ్వరాదని ఆదేశించారు. రైతు సంక్షేమ పథకాల అమలులో రైతులను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతోనే రైతు సలహా మండళ్ళను ఏర్పాటు చేశారు. 4 దశలలో ఉన్న ఈ మండల సభ్యులు కూడా ఈ-క్రాప్ నమోదు శత శాతం నమోదయ్యేందుకు సహకరించాలి. ఈసారి ధాన్యం కొనుగోళ్ళకు రైతులకు చెల్లింపులన్నీ ఈకేవైసి ఆధారంగానే జరుగుతాయి. 70 శాతం పూర్తయిన ఈకేవైసి వలన వాస్తవ సాగుదారులు బ్యాంకు ఖాతాలకే నేరుగా డబ్బులు జమ అవుతాయి. ధాన్యం సేకరణకు అవసరమైన సిబ్బందిని కూడా సమకూరుస్తాం. వరి సాగు చేసిన కౌలుదారులు లక్షల సంఖ్యలో ఉన్నారు. వీరి విషయంలో కూడా ఆర్బీకే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. సొమ్ము వారికే చేరేలా చూడాలి. ఈకేవైసిలో పొరపాట్లకు తావివ్వకుండా చూడడం వలన అర్హులందరికీ మనం చెల్లింపుల సొమ్ము చేరేలా చూడగలం. రైతుల ఫోన్ నెంబర్ల విషయంలో కూడా అప్రమత్తంగా వ్యవహరించాలి. ఒక ఫోన్ నెంబరు గరిష్టంగా ముగ్గురికి మాత్రమే కేటాయించాలి. దీనివల్ల కొనుగోలు, చెల్లింపుల్లో ఇబ్బందులు రాకుండా ఉంటాయి.

**-హెచ్. అరుణ్‌కుమార్,** కమీషనర్, వ్యవసాయశాఖ

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# రబీకి అనువైన వరి వంగడాలు- లక్షణాలు

మన రాష్ట్రంలో వరిని సార్వ (ఖరీఫ్) మరియు దాళ్వా (రబీ) కాలంలో సాగు చేయబడుతుంది. సార్వాలో వరి 15 నుండి 16 లక్షల హెక్టారులలో మరియు దాళ్వాలో 7 నుండి 8 లక్షల హెక్టారులలో సాగవుతోంది. నవంబర్-మార్చి లేక డిసెంబర్-ఏప్రిల్ మాసాల మధ్య దాళ్వా లేక రబీ పంటని రైతు సోదరులు పండిస్తున్నారు. దాళ్వాలో వరికి అనుకూలమైన ఉష్ణోగ్రత, సూర్యరశ్మి వుంటుంది. అందువలన రైతులు మేలయిన రకాన్ని ఎంపిక చేసుకుని సరయిన నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం మరియు సస్యరక్షణ చర్యలు చేపట్టినచో అధిక దిగుబడి మరియు అధిక లాభం పొందగలరు. రాష్ట్రంలో ఎక్కువగా ఖరీఫ్ కాలంలో వరిని సాగుచేస్తారు. రబీలో గోదావరి ప్రాంతంలో మరియు ఈశాన్య ఋతుపవనాలు ప్రాబల్యం వున్న నెల్లూరు జిల్లా పరిసర ప్రాంతాలలో రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు.

### రబీలో పండించే వరి రకానికి ఉండవలసిన లక్షణాలు

- కాలపరిమితి 120 - 130 రోజులు కలిగి ఉండాలి
- అగ్గి తెగులును మరియు దోమపోటును తట్టుకోవాలి
- పైరు పడిపోకుండా వుండాలి
- చలిని తట్టుకుని పిలకలు బాగా చేయగలగాలి
- గింజ రాలిక తక్కువగా ఉండాలి
- మేలైన గింజ నాణ్యత కలిగి మంచి ధర రావాలి

మనుషులు, జంతువులు పంటల ఆరోగ్యంతో పాటు నేలల ఆరోగ్యం కూడా ముఖ్యమే.

### రబీ వరికి అనువైన రకములు - లక్షణాలు

| క్రమ సంఖ్య | రకం | పంటకాలం (రోజులు) | దిగుబడి (ట/హె) (సుమారు) | ప్రత్యేక లక్షణాలు |
|---|---|---|---|---|
| 1 | యం. టి. యు. 1010 (కాటన్ దొరసన్నాలు) | 120 | 7.0 | అగ్గి తెగులును మరియు దోమను తట్టుకుంటుంది. ధాన్యం పొడుగు మరియు సన్నగా ఉండి ఎగుమతులకు అనువైన రకము. గింజ రాలిక ఎక్కువ. |
| 2 | యం. టి. యు. 3626 (ప్రభాత్) | 125-130 | 7.0 - 7.5 | గింజ రాలిక తక్కువ, రెండు వారాలు నిద్రావస్థ కలిగి ఉంటుంది, అగ్గి తెగులును తట్టుకుంటుంది, ధాన్యం ముతకగా ఉండి ఉప్పుడు బియ్యానికి అనువైన రకము. నేరుగా విత్తే సాగుకు ఈ రకము మిక్కిలి అనువైనది. దోమకు లొంగిపోతుంది. |
| 3 | యం. టి. యు. 1121 (శ్రీ ధృతి) | 125-130 | 7.0 - 7.5 | మధ్యస్థ పిలకలు తొడిగే శక్తి కలిగి, కాండం ధృడంగా ఉండి, చేనుపై పడిపోని రకము. గింజ రాలిక తక్కువ, రెండు వారాలు నిద్రావస్థ కలిగి ఉంటుంది, అగ్గి తెగులును మరియు దోమను తట్టుకుంటుంది. గింజ మధ్యస్థ సన్నగా ఉండి అన్నానికి అనుకూలం. |









"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."









| క్రమ సంఖ్య | రకం | పంటకాలం (రోజులు) | దిగుబడి (ట/హె) (సుమారు) | ప్రత్యేక లక్షణాలు |
|---|---|---|---|---|
| 4 | యం. టి. యు. 1153 (చంద్ర) | 120 | 7.0 | ధాన్యం పొడుగు మరియు లావుగా ఉండి ఎగుమతులకు అనువైన రకము. కాండం ధృడంగా ఉండి, చేనుపై పడిపోదు, అగ్గి తెగులును మరియు దోమను తట్టుకుంటుంది. గింజ రాలిక తక్కువ. |
| 5 | యం. టి. యు. 1156 (తరంగిణి) | 120 | 7.0 | కాండం ధృడంగా ఉండి, చేనుపై పడిపోదు, గింజ రాలిక తక్కువ, రెండు వారాలు నిద్రావస్థ కలిగి ఉంటుంది. ధాన్యం పొడుగు మరియు లావుగా ఉండి ఎగుమతులకు అనువైన రకము. |
| 6 | యం. టి. యు. 1210 (సుజాత) | 125 | 7.0 | గింజ మధ్యస్థ సన్నగా ఉండి, కాండం ధృడంగా ఉండి, చేనుపై పడిపోదు, అగ్గి తెగులును మరియు దోమను తట్టుకుంటుంది. |
| 7 | ఎన్.ఎల్.ఆర్. 34449 (నెల్లూరు మషూరి) | 120-125 | 7.0-7.5 | పైరు పొట్టిగా వుండి చేనుపై పడిపోదు. అగ్గి తెగులును తట్టుకుంటుంది. |
| 8 | ఎన్.ఎల్.ఆర్ 3354 (నెల్లూరు ధాన్యరాశి) | 120-125 | 7.0-7.5 | అగ్గి తెగులును మరియు మెడవిరుపును తట్టుకుంటుంది. |
| 9 | ఎన్.ఎల్.ఆర్ 40054 (నెల్లూరు సుగంధ) | 125-130 | 6.5-7.0 | అగ్గి తెగులును మరియు ఉల్లికోడును తట్టుకుంటుంది. సువాసన కలిగిన పొట్టి మరియు సన్నగింజ రకం. |
| 10 | ఎన్.ఎల్.ఆర్ 40024 (శ్వేత) | 120-125 | 7.0-7.5 | అగ్గి తెగులును మరియు అధిక వేడిని తట్టుకుంటుంది. |









పి. వి. రమణ రావు, వై. సతీష్, బి. రవి కుమార్, టి.శ్రీనివాస్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, మారుటేరు

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# అపరాల సాగులో మెళకువలు

అపరాలు మన ఆహారంలో కావలసిన మాంసకృత్తులు, ఖనిజ లవణాలు అందిస్తున్నాయి. ఈ పప్పుధాన్యాలు మనకు సరిపోయినంతగా పండటం లేదు. సగటున ప్రతి మనిషికి రోజు సుమారు 80 గ్రా. అవసరం కాగా మనదేశంలో పండే అపరాలు 40 గ్రా. కంటే తక్కువగా లభ్యమవుతున్నాయి. వరి పండించే భూములలో పంట మార్పిడిగా మినుము లేదా పెసరను సాగు చేయుట వలన భూసారం, భూభౌతిక లక్షణాలను పరిరక్షించుకో గలుగుతున్నాం. రాష్ట్రంలో వరి మాగాణులలో ప్రధానంగా అపరాలను గుంటూరు, కృష్ణా, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల్లో పండిస్తున్నారు. వరి కోయడానికి రెండు రోజుల ముందు విత్తనాన్ని వెదజల్లుతారు. ఈ విధంగా చల్లిన విత్తనం మొలిచి భూమిలో మిగిలిన తేమను, భూసారాన్ని వినియోగించుకొని పంటకు వస్తుంది.

**మినుము : రకాలు :** యల్‌బిజి 752, యల్‌బిజి 623, యల్‌బిజి 20, పిబిజి107, పిబిజి 1, డబ్లుబిజి 26, యల్‌బిజి 635, యల్‌బిజి 645, యల్‌బిజి 17, యల్‌బిజి 709, పంత్ యు31

**పల్లాకు తెగులును తట్టుకునే రకాలు :** యల్‌బిజి 752, టి 9, పంత్‌యు 31 **విత్తే సమయం (వరి మాగాణుల్లో) :** నవంబర్ రెండవ పక్షం నుండి డిసెంబర్ మొదటి పక్షం వరకు

**విత్తన మోతాదు – మొక్కల సాంద్రత :**

ఒక చదరపు మీటరుకు సుమారు 30-35 మొక్కలు ఉండేటట్లుగా, మినుము అయినట్లయితే ఎకరాకు 16-18 కిలోల విత్తనాలు, పెసర అయినట్లయితే 10-12 కిలోల విత్తనాలు, ఎకరాకు వెదజల్లితే మంచి దిగుబడులు సాధించవచ్చు. ఎక్కువ విత్తనము వాడినట్లయితే మొక్కల సాంద్రత ఎక్కువై తెగుళ్ళ సమస్యలు మరియు చివరి దశలో పంట బెట్టకు గురి కావడం జరుగుతుంది. కాబట్టి సిఫార్సుకు మించకుండా విత్తనం చల్లికలో మెళకువ పాటించి పొలమంతా సరియైన సాంద్రతలో మొక్కలు మొలిచేట్లు చల్లితే మంచి ఫలితాలు పొందవచ్చు. వరిచేలో నుంచి నీరు బయటకు పెట్టిన మరునాడు విత్తనము చల్లి, రెండు రోజుల తరువాత వరిపైరు కోయాలి. వరి పాట్లు ఆలస్యముగా పడి వరికోతలు డిసెంబరులో వచ్చి రాత్రిళ్ళు చలి ఎక్కువగా ఉన్నప్పుడు విత్తనం చల్లిన తరువాత వరిపైరును నాలుగు రోజుల తరువాత కోస్తేనే వేరు లోతుకు చొచ్చుకుపోతుంది. అలాగాక విత్తనం చల్లిన వెంటనే వరి కోసిన పొలాల్లో చివరి దశలో పైరు బెట్టకు వచ్చే అవకాశముండదు. అందువలన పైరు తొలిదశలో 1 శాతం పొటాషియం నైట్రేట్ 100 గ్రాములు 10 లీటర్ల నీటికి కలిపి, రెండుసార్లు పిచికారి చేస్తే పైరు ఏపుగా పెరిగి దిగుబడులు తగ్గకుండా వుంటాయి.

**విత్తన శుద్ధి :** మినుము, పెసర పంటలను విత్తిన 15-20 రోజుల వరకు రసం పీల్చే పురుగులు, తెగుళ్ళ నుండి రక్షించడానికి కిలో విత్తనాలకు కార్బోసల్ఫాన్ 30 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ. లేదా థయామిథాక్సాం 5 గ్రా., కాప్టాన్ / థైరామ్ / మాంకోజెబ్ / కార్బండజిమ్ 2.5 గ్రా. తో విత్తన శుద్ధి చేయాలి.

**కలుపు యాజమాన్యం :** మెట్టభూముల్లో : విత్తే ముందు హెక్టారుకు క్లోరాలిన్ 2.5 లీ. లేదా విత్తిన వెంటనే లేదా మరుసటి రోజు హెక్టారుకు పెండిమిథాలిన్ 3.0 నుండి 4 లీ. పిచికారి చేయాలి.



**వరి మాగాణుల్లో :** వరి మాగాణుల్లో విత్తిన 20 నుండి 28 రోజుల్లో హెక్టారుకు ఫెనోక్సోప్రాప్ ఇథైల్ (విప్‌సూపర్) 55-65 గ్రా. లేదా క్లోడినాఫాప్ ప్రోపగైల్ (టాపిక్) 40-60 గ్రా. లేదా సైహాలోఫాప్ బుటైల్ (క్లించర్) 90-120 గ్రా. లేదా పర్క్వాట్ 625 మి.లీ. పిచికారి ఎకినోక్లోవా మరియు ఇతర గడ్డి మొక్కలను సమర్థవంతంగా నివారించాయి.

**నీటి యాజమాన్యం :** రబీ, వేసవి పంటల్లో నీరు అందుబాటులో ఉంటే విత్తిన 35-40 రోజుల తర్వాత ఒక తేలిక తడి దిగుబడులను పెంచుతుంది.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



**పురుగుల యాజమాన్యం : తామర పురుగులు :** లీటరు నీటికి మోనో(క్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.0 గ్రా. లేదా ఫిప్రోనిల్ 2.0 మి.లీ. కలిపి పిచికారి చేయాలి.

**తెల్లదోమ :** లీటరు నీటికి మోనో(క్రోటోఫాస్ 1.5 మి.లీ. లేదా ట్రైయజోఫాస్ 1.5 మి.లీ. లేదా అసిటామిప్రిడ్ 0.2 గ్రా. కలిపి పిచికారి చేయాలి.

**మరుకా కాయతొలుచు పురుగు :** మరుకా పెద్ద పురుగులు గుడ్లు పెట్టకుండా ఉండటానికి పూత మొదలయ్యే దశలో 5% వేపగింజల కషాయాన్ని ఆకులపై పిచికారి చేయాలి. పూత దశలో లీటరు నీటికి క్లోరిపైరిఫాస్ 2.0 మి.లీ. లేదా థయోడికార్బ్ 1 గ్రా. లేదా నొవాల్యురాన్ 1.0 మి.లీ. కలిపి పిచికారి చేయాలి.

పంటలో ఎక్కువ గూళ్ళుంటే లీటరు నీటికిపై పురుగు మందుతో పాటు డైక్లోరోవాస్ 1.0 మి.లీ. కలిపి పిచికారి చేయాలి.

పురుగు తీవ్రత అధికంగా ఉంటే పూత అధికంగా ఏర్పడేకాయలు ఏర్పడే దశలో లీటరు నీటికి కొత్తరకం పురుగు మందులైన స్పైనోశాడ్ 0.3 మి.లీ. లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా రైనాక్సిపైర్ 0.3 గ్రా. లేదా ఫ్లూబెండియమైడ్ 0.2 గ్రా. కలిపి పిచికారి చేయాలి.

**పల్లాకు తెగులు.** తెగులుని తట్టుకునే రకాలను సాగు చేయాలి.

**పెసర :** యల్‌బిజి 407, యల్‌బిజి 460, డబ్ల్యుజిజి 37, యం.యల్ 67, పిడియం 54

**మినుము :** యల్‌బిజి 752, టి-9, పంత్ యు-31

కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ. లేదా థయామిథాక్సాం 5 గ్రా. కలిపి విత్తన శుద్ధి చేయాలి. లీటరు నీటికి 5 శాతం వేపగింజలు కషాయం లేదా వేపనూనె 5 మి.లీ. కలిపి పిచికారి చేయాలి. తెగులు కనబడిన వెంటనే పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకివేసి నాశనం చేయాలి. తెగులు వ్యాప్తి చేసే తెల్లదోమ నివారణకు లీటరు నీటికి ట్రైయజోఫాస్ 1.5 మి.లీ. లేదా అసిటామిడ్ర్ 0.2 గ్రా. కలిపి పిచికారి చేయాలి.

**తెగుళ్ళ యాజమాన్యం : బూడిద తెగులు :** తెగులు కన్పించగానే 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు లీటరు నీటికి కార్బండజిం 1 గ్రా. లేదా థయాఫానేట్ మిథైల్ 1 గ్రా. కలిపి పిచికారి చేయాలి.

**ఆంత్రాక్నోస్ :** కిలో విత్తనానికి కాప్టాన్ లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. కలిపి విత్తన శుద్ధి చేయాలి. లీటరు నీటికి కార్బండిజమ్ 1 గ్రా. లేదా థయాఫానేట్ మిథైల్ 1 గ్రా. లేదా మాంకోజెబ్ 3 కలిపి పిచికారి చేయాలి.

**కొరినిస్పోరా ఆకుమచ్చ :** లీటరు నీటికి మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ 2.0 గ్రా. కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

**త్రుప్పు తెగులు :** లీటరు నీటికి బిటర్టనాల్ 1 మి.లీ. లేదా ట్రైడిమార్ఫ్ 1 మి.లీ లేదా కెరాథేన్ 1 మి.లీ. + మాంకోజెబ్ 3 గ్రా. కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

## ప్రభావం చూపే ముఖ్యాంశాలు :

**మినుము, పెసర :** రబీ పంటకాలంలో అక్టోబర్‌లో విత్తాలి. వరి మాగాణుల్లో చదరపు మీటరుకి 30-35 చొప్పున అత్యుత్తమ మొక్కల సంఖ్య ఉండేలా అత్యుత్తమ సమయంలో విత్తాలి. విత్తే సమయంలో కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ. లేదా థయోమిథాక్సాం 5 గ్రా. లేదా కార్బోసల్ఫాన్ 30 గ్రా. కలిపి విత్తన శుద్ధి చేయాలి 20-30 రోజుల వరకు కలుపును అణచడానికి విత్తే ముందు కలుపు మందులను వాడాలి.

**పురుగులు, తెగుళ్ళ యాజమాన్యం : తామర పురుగులు:** విత్తిన 20 రోజుల తర్వాత లీటరు నీటికి మోనో(క్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 1.0 మి.లీ. కలిపి పిచికారి చేయాలి.

మరుకా - విత్తిన 35 రోజుల తర్వాత 5% వేపగింజల కషాయం పిచికారి చేయాలి. లీటరు నీటికి క్లోరిపైరిఫాస్ 2.0 మి.లీ. లేదా థయోడాకార్బ్ 1.0 గ్రా. లేదా అసిఫేట్ 1.0 గ్రా లేదా స్పైనోశాడ& 0.3 గ్రా. లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా ఫ్లూబెండియమైడ్ 0.2 కలిపి పంటపై పిచికారి చేయాలి. చౌడు నేలలో పొటాషియం నైట్రేట్ 10 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేయాలి. విత్తిన 30-35 రోజుల తర్వాత తేలిక తడియిస్తే దిగుబడులు పెరుగుతాయి.


ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం
లామ్, గుంటూరు


"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# జొన్నలో అధిక దిగుబడులకు సస్యరక్షణ చర్యలు

రబీ మాసాల్లో విత్తే జొన్న పంటను సుమారుగా 150 రకాల చీడపీడలు ఆశించి పంటను నష్టపరుస్తాయి. అందులో 10-13 రకాల చీడపీడలు ఎక్కువగా ఆశించి, జొన్న దిగుబడిలో 30 శాతం వరకు నష్టం కలుగజేస్తాయి. ఈ జొన్న సాగులో ముఖ్యంగా ఆశించు చీడపీడలు సస్యరక్షణ చర్యలు గురించి తెలుసుకుందాం.

**1. మొవ్వ తొలుచు ఈగ :** జొన్న పంటలో తీవ్రంగా నష్టం కలిగించే పురుగులలో మొవ్వ తొలుచు ఈగ ప్రధానమైనది. పంట మొలకెత్తిన మొదటి 30 రోజుల వరకు మాత్రమే ఈ పురుగు ఆశిస్తుంది. ఈగ ఆశించిన మొవ్వని లాగి నప్పుడు సులువుగా వచ్చి కుళ్లిపోయిన వాసన వస్తుంది. పిలకలు అధికంగా వస్తాయి. ఈగ మొక్కల ఆకుల దిగువ భాగాన తెల్లని పొగచుట్ట ఆకారంలో గుడ్లు పెడుతుంది. రెండు లేక మూడు రోజుల తర్వాత గుడ్ల నుండి వచ్చిన లార్వాలు మొక్కల సుడిలోకి చొరబడి మొలక భాగాన్ని తినటం వలన మొవ్వ ఎండిపోతుంది. ఈగ కాస్త ఆలస్యంగా ఆశిస్తే, దెబ్బతిన్న మొక్కల నుంచి పక్క పిలకలు పుట్టి వాటిపై కూడా ఈగ ఆశిస్తుంది.





**సస్యరక్షణ :** పిలక స్థాయిలోనే ఆకుల దిగువ భాగాన ఈగ గుడ్లను ఎప్పటికప్పుడు గమనించి ఏరిపారేయాలి. ఆలస్యంగా విత్తనం వేయవలసి వస్తే విత్తన మోతాదు పెంచాలి. మొవ్వ ఈగ బారిన పడిన మొక్కలను ఏరి వేయాలి. ఒక కిలో జొన్న విత్తనానికి 7 గ్రా.ల ఇమిడాక్లోరోప్రిడ్ పొడి మందును కలిపి విత్తన శుద్ధి చేసి నివారించుకోవచ్చు. కార్బోఫ్యురాన్ 3 జి గుళికలను మీటరు సాలుకు 2 గ్రా.ల వంతున విత్తేటప్పుడు సాళ్ళలో లేదా థయోడికార్బ్ 75 డబ్ల్యు పి 1.5 గ్రా. లీటరు నీటిలో లేదా లామ్డా సైహాలోత్రిన్ 5 సి.ఎస్. 2 మి.లీ. లీటరు నీటికి కలిపి మొక్క మొలచిన 7 నుండి 14 మరియు 21 రోజులలో పిచికారి చేయాలి. జొన్న విత్తిన 14 రోజుల తర్వాత 5 శాతం వేప గింజల కషాయాన్ని పిచికారి చేసుకొని నివారించవచ్చును. రెండు వరుసలలో జొన్న ఒక వరుస కుసుమను (2:1) నిష్పత్తిలో జొన్న, కుసుమను రబి కాలంలో విత్తటం వల్ల మొవ్వ ఈగ తాకిడి తగ్గించుకోవచ్చు. కీటక నిరోధక శక్తి ఉన్న రకాలను విత్తుకోవాలి.

**రబీకి అనువైన రకాలు :** సి.యస్.వి. - 8 ఆర్.సీ.యస్.వి. - 14 ఆర్, సి.యస్.హెచ్ - 16 మరియు యం-35-1.

**2. కాండం తొలుచు పురుగు :** జొన్న మొలకెత్తిన 30 రోజుల నుండి పంట పూర్తిగా ఎదిగే వరకు ఆశిస్తుంది. లేత దశలోని మొక్కలు పురుగు బారిన పడినప్పుడు ఉల్లికోడు తెగులు లక్షణాలు కనిపిస్తాయి. లార్వా కాండం లోపలికి రంధ్రం చేసి ప్రవేశించి, కాండాన్ని పూర్తిగా తొలచివేస్తుంది. తద్వారా తలనత్తలు (డెడ్‌హార్ట్) ను ఏర్పడుతాయి. ఈ పురుగు లార్వా జొన్న సుడి భాగంలో ఆకుల పైభాగం తిని, కింది భాగాన్ని అలాగే వదిలివేయటం వలన పారదర్శకమైన కిటికీలు, గుండ్రని రంధ్రాలు ఆకులపైన ఏర్పడతాయి. ఆశించిన మొక్కలను చీల్చి చూస్తే ఎర్రని కణజాలం కనబడుతుంది. కొన్ని సందర్భాలలో కంకి మొవ్వలో నుండి బయటకు రాదు.





**సస్యరక్షణ :** పంట పూర్తి కాగానే మొదళ్ళు పూర్తిగా తీసివేసి తగలబెట్టాలి. కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరాకు 4 కిలోల చొప్పున జొన్న విత్తిన 35-40 రోజులలోపు కాండపు సుడుల్లో వేసి నివారించుకోవచ్చు.

**పొటాష్ పంటల్లో చీడపీడల నిరోధక శక్తిని పెంచుతుంది.**

"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

**3. బుడ్డి / అగ్గి పురుగు :** గింజ ఏర్పడే దశలో ఆశిస్తుంది. ఇవి చిన్నవిగా కాషాయ రంగులో ఉండి ఉదయాన్నే కంకులపైన తిరుగుతూ కనిపిస్తాయి. ఇవి గింజ కింద గుడ్లను పెడతాయి. ఒకటి, రెండు రోజులలో ఈ గుడ్లు నుండి కాషాయ రంగులోని మాగెట్లు పొదిగి అవి అండాశయమును ఆశిస్తాయి. గుడ్ల నుండి పొదిగిన మాగెట్లు కంకిని నష్టపరుస్తాయి. ఇది గింజని అభివృద్ధి చెందనివ్వకుండా చేసి ఆశించిన కంకి కాలిపోయినట్లు కనిపిస్తుంది. గింజలను వత్తినప్పుడు ఎర్రటి ద్రవము బయటకు వస్తుంది. ఆశించిన గింజలు తాలుగా మారి, వాటి మీద ఎరుపు మచ్చలు ఏర్పడి అవి క్రమంగా నల్లగా మారుతాయి. తద్వారా గింజ నాణ్యత తగ్గుతుంది.



**సస్యరక్షణ :** తొలకరి జల్లులు పడిన వెంటనే ఆలస్యం చేయకుండా విత్తుకోవాలి. ఆలస్యంగా విత్తేటప్పుడు, త్వరగా పూతకు వచ్చే రకాలను విత్తుకోవాలి. సత్తుబడ్డ కంకులను, నూర్పిడి చేసిన కంకులను ఏరి కుప్పవేసి కాల్చివేయాలి. దీనివలన గూడుకట్టుకున్న లార్వాలు నశిస్తాయి. ఈ పురుగును తట్టుకొనే రకాలైన ఐ.సి.ఎస్.వి.-197, ఐ.సి.ఎస్.వి.-745 విత్తుకోవాలి. పొలంలో ఈ పురుగుకు ఆశ్రయం ఇచ్చే మొక్కలైన జాన్సన్ గడ్డి, ఇతర రకాల గడ్డి మొక్కలను కాల్చివేయాలి. కార్బరిల్ 3 గ్రా. లీటరు నీటిలో కలిపి కంకుల మీద పిచికారి చేయాలి లేదా 5 శాతం కార్బరిల్ పొడిని ఎకరానికి 8 కిలోల చొప్పున చల్లాలి.

**4. పేనుబంక పురుగు :** పురుగుల సమూహం మొక్కల సుడులలోపల ఆకు బయటివైపు, కంకిపైన కనిపిస్తాయి. పంట బెట్టకు గురైనపుడు ఈ పురుగు తాకిడి ఎక్కువగా ఉంటుంది. చిరుపొట్ట దశలో ఈ పురుగు ఆశించిన పక్షంలో కంకి ఎదుగుదల దెబ్బతింటుంది. ఎదిగిన పురుగులు మొక్కల నుంచి ఉధృతంగా రసం పీల్చేయడంతో ఆకులపై పసుపురంగు చారికలు ఏర్పడతాయి. ఈ పురుగులు తేనెలాంటి జిగురు పదార్థాన్ని ఎక్కువగా



విసర్జించడం వల్ల, మొక్కలు మసి తదితర శిలీంధ్ర తెగుళ్ళకు గురయ్యే అవకాశం ఎక్కువ. అంతేకాక మొక్కలు గిడసబారి ఎదుగుదల పూర్తిగా దెబ్బతింటుంది. ఈ పురుగులు చిన్న దశలోనే ఆశించి, రసం పీలుస్తాయి. ఎక్కువగా ఆశించినపుడు కంకులు రావు. ఈ పురుగు మెయిజ్ డ్వార్ఫ్ మొజాయిక్ వైరస్ అను తెగులును కూడా వ్యాప్తి చేస్తుంది.

**సస్యరక్షణ :** మలాథియాన్ (5 శాతం) 2 మి.లీ., ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**5. జొన్న కంకి నల్లి :** పిల్ల పెద్ద పురుగులు గింజలు పాలు పోసుకునే దశలో రసం పీల్చడం వలన గింజలు సరిగా





తయారవక గింజలు తాలుగా మారుతాయి. వీటివల్ల గింజ బరువు నాణ్యత, గింజ మొలకశాతం తగ్గుతుంది. ఈ నల్లి ఆశించిన కంకులను బూజు తెగులు తీవ్రంగా నష్టపరుస్తుంది.

**సస్యరక్షణ :** కార్బరిల్ 5 శాతం పొడిమందును ఎకరానికి 8 కిలోల చొప్పున కంకుల మీద చల్లాలి.

**6. ఎర్ర నల్లి :** పంట బెట్టకు గురి అయినప్పుడు ఈ పురుగు తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇవి ఎర్ర రంగులో కంటికి కనబడనంత పరిమాణంలో ఉంటాయి. చిన్న పెద్ద పురుగులు ఆకు అడుగు భాగాన ఉండి రసాన్ని పీలుస్తాయి. ఆశించిన ఆకులపై ఎర్రని మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు కలిసి ఆకు అంతా ఎర్రగా అవుతుంది. ఈ పురుగు తీవ్రంగా ఆశించినప్పుడు కంకిలోని గింజలు సరిగా ఏర్పడవు.

**సస్యరక్షణ :** గంధకము పొడి మందును 3 గ్రా. లేదా డైకోఫాల్ 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసి వీటిని నివారించవచ్చును.

---

టి.యం. హేమలత, ఎల్. మాధవీలత, యం. హేమంత్ కుమార్, బి. వజంత, యన్.వి. సహల, యం. శాంతిప్రియ,
వ్యవసాయ పరిశోధన స్థానము, పెరుమాళ్ళపల్లె

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# వివిధ పంటలలో వైరస్ తెగుళ్ళు - నివారణ




రాష్ట్రంలో రబీ కాలంలో ఎక్కువగా అపరాలు, వేరుశనగ, నువ్వులు, ప్రొద్దు తిరుగుడు వంటి పంటలు సాగు చేస్తున్నారు. ఈ పంటలలో ఎక్కువగా పురుగు, తెగుళ్ళ వలన నష్టం వాటిల్లి దిగుబడులు గణనీయంగా తగ్గడంతో పాటు రైతు ఆర్థిక పరిస్థితి పై తీవ్ర ప్రభావం కలిగిస్తున్నాయి. వీటిలో పురుగులు ప్రత్యక్షంగా నష్టం కలగచేయడమే కాకుండా, పరోక్షంగా తెగుళ్ళ వ్యాప్తికి కారణమై నష్టాన్ని కలుగ చేస్తున్నాయి. వైరస్ తెగుళ్ళు సాధారణంగా ఒక మొక్క నుండి మరొక మొక్కకు కీటకాల (వాహకం) ద్వారా ప్రవేశిస్తాయి. రసం పీల్చే పురుగులైన పచ్చ దోమ, తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక వంటి వాటి ద్వారా ఈ వైరస్ తెగుళ్ళు వ్యాప్తి చెందుతాయి. ఈ వైరస్ తెగుళ్ళ ఉనికి, ఉధృతి పై రైతులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల, ఇవి మొక్కల మధ్య త్వరగా వ్యాప్తి చెందడం వల్ల రైతులు సకాలంలో గుర్తించలేక పంటలను కోల్పోతున్నారు. ఈ వైరస్ తెగుళ్ళ నివారణకు మందులు లేనందున, వాటి లక్షణాలను ముందుగా గుర్తించి, వాటిని వ్యాపింపచేసే కీటకాలను నివారించడం వల్ల పంటలలో వైరస్ తెగుళ్ళను నివారించుకోవచ్చు.

## అపరాలలో పల్లాకు తెగులు:

పెసర, మినుములో ఈ తెగులు జెమిని వైరస్ వల్ల కలుగుతుంది. వైరస్ సోకిన మొక్కల నుండి ఇతర కలుపు మొక్కల నుండి తెల్లదోమ ద్వారా ఆశిస్తుంది. తెగులు సోకినా మొక్కలలో ఆకులు పసుపు మరియు ఆకుపచ్చ రంగులో మారతాయి. అందువల్ల దీనిని మొజాయిక్ తెగులు అని కూడా అంటారు. లేత దశలో ఈ తెగులు ఆశిస్తే పైరు పసుపు రంగుకు మారి, పూత, పిందె ఏర్పడక అత్యధిక నష్టం వాటిల్లుతుంది. చాలా వరకు రైతు సోదరులు ఇటువంటి పంటను విడిచి పెట్టడం, లేదా దున్ని మరొక పంటను వేసుకోవడం జరుగుతుంది. పూత, పిందె దశలో ఈ తెగులు ఆశిస్తే పిందెలు కాయలు కూడా పసుపు రంగులో మారి తాలు కాయలు ఏర్పడతాయి.

**నివారణ :**

- తట్టుకునే రకాల సాగు పెసర - LGG 607, LGG460, IPM 2-14, WBG 42; మినుము - LBG 787, PU 31, TBG 104, GBG 1. GBG 45 (చిరు సంచుల దశలో ఉన్నది)
- పంట విత్తుకునే ముందు కిలో విత్తనానికి ఇమిడాక్లోరోప్రిడ్ 5 మీ.లి. లేదా థయోమిథాక్సమ్ 5 గ్రా. కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి.
- తెల్లదోమలను ఆకర్షించడానికి పసుపు రంగు జిగురు ఆకర్షక ఎరలు, జిగురు పూసిన డబ్బాలు ఎకరాకు 15- 20 వరకు అమర్చాలి.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."




- విత్తిన 15-20 రోజులకు వేప నూనె 5 మి.లీ. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తెల్లదోమ నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా., లేదా ట్రైజోఫాస్ 1.5 మి.లీ. లేదా ప్రోఫెనోఫాస్ 2 మి.లీ. లేదా ఎసిటామిప్రిడ్ 0.25 గ్రా. లేదా థయోమిథాక్సమ్ 0.25 గ్రా. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ.లేదా మిథైల్ డిమటాన్ 2.0 మి.లీ. ఏదైనా ఒక మందును లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి. దోమ ఉధృతిని బట్టి వారం రోజులకు మందు మార్చి పిచికారి చేయాలి.

## బొబ్బర/సీతాఫలం తెగులు:

మినుము లో ఈ తెగులు పేనుబంక ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు వెడల్పుగా ఉండి, దగ్గరగా ముడతలు పడి ఉబ్బెత్తుగా మారి సీతాఫలం మాదిరి కనిపిస్తాయి. తెగులు సోకిన ఆకులు ముదురు పచ్చ రంగుకు మారి, పూత ఏర్పడక వెర్రి తలలు వేస్తాయి. ఈ తెగులు విత్తనం ద్వార కూడా వ్యాప్తి చెందుతుంది.

**సమగ్ర సస్యరక్షణతో**
**చీడపీడలను**
**నియంత్రించవచ్చు**

**నివారణ:**

- నాణ్యమైన, వైరస్ సోకని పొలం నుండి విత్తనం సేకరించుకోవాలి.
- పైరు బెట్టకు గురి కాకుండా పొటాషియం నైట్రేట్ 5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- పంట విత్తుకునే ముందు కిలో విత్తనానికి ఇమిడాక్లోరోప్రిడ్ 5 మి.లీ. లేదా థయోమిథాక్సమ్ 5 గ్రా. కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి.
- పేనుబంక నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా., లేదా ఇమిడాక్లోరోప్రిడ్ 0.4 మి.లీ. లేదా ఎసిటమిప్రిడ్ 0.25 గ్రా. లేదా థయో మిథాక్సమ్ 0.25 గ్రా. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ.లేదా డైమిథోయేట్ 2 మి.లీ. లేదా మిథైల్ డిమటాన్ 2.0 మి.లీ. ఏదైనా ఒక మందును లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి. దోమ ఉధృతిని బట్టి వారం పది రోజులకు మందు మార్చి పిచికారి చేయాలి.

## తలమాడు/మొవ్వకుళ్ళు తెగులు:

అపరాలలో ఈ తెగులు తామర పురుగుల ద్వారా వ్యాప్తి చెందుతుంది. తెగులు ఆశించిన మొక్కల ఆకుల అంచులు వెనుకకు ముడుచుకుని మెలికలు తిరిగి, గిడసబారి రాలి పోతాయి. ఆకుల అడుగు భాగంలో ఈనెలు రక్తం వర్ణంలోఉంటాయి. లేత దశలో ఈ తెగులు సోకినపుడు మొక్కల తలలు మాడిపోయి మొక్కలు గిడసబారి చనిపోతాయి. పైరు పూత పిందె దశలో ఈ తెగులు సోకితే కాపు తగ్గుతుంది.

**నివారణ:**

- పంట విత్తుకునే ముందు కిలో విత్తనానికి ఇమిడాక్లోరోప్రిడ్ 5 మి.లీ. లేదా థయోమిథాక్సమ్ 5 గ్రా. కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి.
- తామర పురుగులను ఆకర్షించడానికి నీలిరంగు జిగురు ఆకర్షక ఎరలు, నీలి రంగు జిగురు పూసిన డబ్బాలు ఎకరాకు 15-20 వరకు అమర్చాలి.
- విత్తిన 15-20 రోజులకు వేప నూనె 5 మి.లీ. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తామర పురుగుల నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా., లేదా ఫిప్రోనిల్ 1.5 మి.లీ. లేదా థయోమిథాక్సమ్ 0.25 గ్రా. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ. లేదా మిథైల్ డిమటాన్ 2.0 మి.లీ. ఏదైనా ఒక మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. దోమ ఉధృతిని బట్టి వారం రోజులకు మందు మార్చి పిచికారి చేయాలి.
- పూత దశలో తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే స్పైనోసాడ్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**డా. జి. చిట్టిబాబు, శాస్త్రవేత్త** (సస్యరక్షణ).,
**డా. డి. చిన్నం నాయుడు** (ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్)
కృషి విజ్ఞాన కేంద్రం, ఆమదాలవలస

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# ప్రత్తిలో గులాబి రంగు పురుగు - సమగ్ర యాజమాన్య చర్యలు

ప్రస్తుతం మన రాష్ట్రంలో ప్రత్తి 80-90 రోజుల దశలో ఉంది. ఈ సంవత్సరం ఇప్పటి వరకూ గులాబి రంగు పురగు ఆశించినప్పటికి కొంతవరకు అదుపులోనే ఉండి, మొదటి తీతలలో ప్రత్తి నాణ్యత చాలా బాగుండి మార్కెట్ సుమారుగా 7000 - 8000 / క్విం. ధర పలికి, ప్రత్తి పంట ఆశాజనకముగానే ఉన్నది.

కాకపోతే ప్రత్తి రైతాంగం ఇప్పుడు చాలా అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉంది. అక్టోబరు చివరి నుండే గులాబి రంగు పురుగు ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నాయి. సాగులో ఉన్న బిటీ హైబ్రిడ్‌లు గులాబి రంగు పురుగుకు నిరోధక శక్తిని పెంచుకొనటంతో రైతాంగం జాగ్రత్తగా ఈ పురుగు ఉనికిని గమనించుకుంటూ యాజమాన్య చర్యలు చేపట్టవలసి ఉంటుంది.

- రైతాంగం ముందుగానే సింథటిక్ పైరిత్రాయిడ్‌లు కలిపిన మిశ్రమ పురుగు మందులు వాడటం వలన తెల్లదోమ ఉధృతి పెరిగినట్లు గమనించాము.
- నిరుపయోగమైన మిశ్రమ పురుగు మందులను విచక్షణా రహితంగా పిచికారి చేయడం వలన రసం పీల్చు పురుగులతో పాటుగా కాయతొలచు పురుగులు కూడా అదుపులో ఉండటం లేదు.

**ఆర్థిక నష్ట పరిమితి స్థాయిని గుర్తించే విధానం :**

- ఎకరానికి 4-6 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. మాస్ ట్రేసింగ్ కొరకు రైతులు సామూహికంగా ఎకరానికి 10 బుట్టలను అమర్చుకొని ప్రత్యేక నిఘా ఉంచాలి.
- వరుసగా మూడు రోజులు ఒక లింగాకర్షక ఎరలో ఎనిమిది రెక్కల పురుగులు గమనించడం

**నూనె గింజల పంటలకు నత్రజని, భాస్వరం, పొటాష్ లతో పాటు గంధకం కూడా ఒక పోషకం. ఇది నూనె గింజల్లో నూనె శాతాన్ని పెంచుతుంది.**

- పొలంలో అక్కడక్కడా 20 పువ్వులను గమనించినపుడు వాటిలో 2 గుడ్డి పూలు ఉన్నా లేక అక్కడక్కడా 20 కాయలను కోసి చూసినపుడు రెండు గొంగళి పురుగులు కనిపించ నట్లయితే ఆర్థిక నష్టపరిమితి స్థాయి చేరినట్లు గమనించి నివారణ చర్యలు చేపట్టవలసి ఉంటుంది.

**పురుగు ఉనికిని నిర్ధారించే లక్షణాలు :**

- గుడ్డిపూలు
- కాయపై భాగంలో పురుగు బయటకు వచ్చే గుండ్రటి చిన్న రంధ్రం.





"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."





- కాయ తొనల మధ్య గోడలపై గుండ్రటి రంధ్రం
- గుడ్డి ప్రత్తి
- రంగుమారిన ప్రత్తి

**గులాబి రంగు పురుగును అదుపు చేయటానికి ఆచరించవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులు :**

సమగ్ర యాజమాన్య పద్ధతులను అనుసరించి గులాబి రంగు పురుగును సమర్థవంతంగా అదుపులో ఉంచుకోవచ్చు. ప్రధానంగా, పంట వేసే సమయాన, పంట వేసిన తరువాత, విత్తడానికి ముందు మరియు పంటకాలంలో వివిధ యాజమాన్య చర్యలు చేపట్టాలి.

**పంట తీసిన తరువాత చేపట్టవలసిన యాజమాన్యం :**

- ప్రధాన ప్రత్తి పంట పూర్తయిన వెంటనే పంట విరామ సమయాన్ని ఖచ్చితంగా పాటించాలి.
- ప్రత్తి పంటను 150 - 160 రోజులకు మించి పొడిగించకుండా తీసివేయాలి.
- ప్రత్తి మొదళ్ళను ట్రాక్టరు రోటవేటరుతో భూమిలో కలియదున్నాలి.
- వనరుల లభ్యతను బట్టి రెండవ రకముగా వరి, అపరాలు, మొక్కజొన్న లేక చిరుధాన్యపు పంటలను వేసుకోవాలి.
- గులాబి రంగు పురుగు ఆశించిన ప్రత్తిని రైతులు ఇళ్ళ వద్ద కానీ లేక జిన్నింగ్ మిల్లుల వద్ద కానీ నిల్వ చేయరాదు.
- ప్రత్తి మిల్లులో ప్రత్తి జిన్నింగ్ అయిన తర్వాత వచ్చే గుడ్డి పత్తి మరియు పురుగు ఆశించిన దూది విత్తనాలను నాశనం చేయాలి.
- జిన్నింగ్ మిల్లులలో లింగాకర్షక బుట్టలను అమర్చి తద్వారా మన రెక్కల పురుగులను ఆకర్షించి నాశనం చేయాలి.
- గులాబి రంగు పురుగు అధికంగా ఆశించిన ప్రాంతాల నుండి ప్రత్తిని లేదా విత్తనాన్ని వినియోగం కోసం తరలించరాదు.

**నత్రజని ఎరువుల సమతుల్యతను పాటించాలి :**

- విత్తిన 45 రోజుల నుండి పురుగుల ఉనికిని గమనించటానికి ఎకరానికి 4-6 లింగాకర్షక బుట్టలను అమర్చి, ఉధృతిని బట్టి రసాయనిక మందుల ద్వారా నివారణ చేపట్టాలి.
- ప్రొఫినోఫాస్ 2.0 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 2.0 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.
- పంట ఆఖరి దశలో (120 రోజుల తరువాత) ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్ మందులైన సైపర్‌మెత్రిన్ 25% ఇ.సి. 1.0 మి.లీ. లేదా లామ్డాసైహలోత్రిన్ 5.0% ఇ.సి. 1.0 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవచ్చు.
- సింథటిక్ పైరిత్రాయిడ్ మందులు ప్రత్తి పంటపై ఎక్కువసార్లు పిచికారీ చేయరాదు. చేసినట్లయితే రసం పీల్చే పురుగులైన పేనుబంక మరియు తెల్లదోమల ఉధృతి పెరిగే అవకాశం ఉంటుంది.

ఈ విధంగా సామూహికంగా పంటపై నిఘా ప్రతి రైతాంగం పెట్టి, పురుగు ఉధృతిని అంచనా వేసుకొని తదనుకూలంగా నివారణ చర్యలు చేపట్టి పురుగును అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది.

శ్రీమతి ఎం. సుధారాణి, శ్రీమతి బి. శ్రీలక్ష్మి,
(ప్రధాన శాస్త్రవేత్తలు), శ్రీ కె.వి. శివారెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త,
శ్రీమతి దయానా గ్రేస్, శ్రీమతి సిహెచ్. రాణి, శ్రీమతి
వెంకటలక్ష్మి, శ్రీ డి. శ్రీకాంత్ (శాస్త్రవేత్తలు)
ప్రత్తి ప్రాంతీయ పరిశోధనా స్థానం, లామ్, గుంటూరు

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

## టూకీగా...

## త్వరలో సేంద్రియ వ్యవసాయ విధానం



రాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయ విధానాన్ని త్వరలో ప్రకటించనున్నట్లు మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. సేంద్రియ వ్యవసాయ విధాన రూపకల్పన కమిటీ మూడో సమావేశంలో ఆయన మాట్లాడారు. సేంద్రియ రైతులు, వ్యవసాయ సలహామండలి సభ్యులు, ఇతర భాగస్వాముల సలహాలు, సూచనలు స్వీకరించి, వాటన్నింటినీ విధాన రూపకల్పన కమిటీ దృష్టికి తీసుకురావాలని జిల్లాల వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులను ఆదేశించారు. రాష్ట్రంలో 5 వేల అద్దె యంత్రాల కేంద్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను అందుబాటులోకి తెస్తాం. సేంద్రియ విత్తనాల ధ్రువీకరణకు రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థను నియమించాం. ఈ-పంట ద్వారా సేంద్రియ వ్యవసాయం చేసే రైతులను గుర్తించేలా చర్యలు తీసుకోవాలి. ఈ సాగు విధానాలపై వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలో లోతైన పరిశోధనలు చేసి తగిన సిఫార్సులు చేయాలి. ఈ వ్యవసాయంపై సర్టిఫికెట్ కోర్సులు ప్రవేశ పెట్టాలి అని మంత్రి సూచించారు. ఆ సమావేశంలో కమిటీ ప్రతినిధులతో పాటు పలువురు సేంద్రియ రైతులు తమ సూచనలు అందించారు.

## ఒకే మొక్కకు టమాటా, వంకాయ!



ఒకే మొక్కకు వంకాయ, టామాటా కాసే కొత్త విధానాన్ని భారత వ్యవసాయ పరిశోదన మండలి (ఐసీఏఆర్) ఆధ్వర్యంలోని వారణాసి కూరగాయల పరిశోధన సంస్థ అభివృద్ధి చేసింది. సంకరజాతి వంకాయ రకం కాశీ సందేశ్‌ను, టామాటా రకం కాశీ అమన్‌తో అంటుకట్టి ఒకే మొక్కకు ఒకేసారి రెండు రకాల కాయలు కాసేలా చేసింది. కొత్త మొక్కను 15 నుంచి 18 రోజుల తర్వాత భూమిలో నాటి పరీక్షించారు. మొక్క తొలిదశలో వంకాయ, టమోటా కొమ్మలు సమతౌల్యంగా పెరిగేలా చర్యలు తీసుకున్నారు. హెక్టార్‌కు 25 టన్నుల సేంద్రియ ఎరువుతో పాటు రసాయన ఎరువు (ఎన్‌పీకే 150 60:100)ను కిలో మేరకు వేసి పరీక్షించారు. ఇలా అంటుకట్టిన కొత్త మొక్కల్లో 60 నుంచి 70 రోజుల తర్వాత వంకాయ, టమాటా కాయడం ప్రారంభమైనట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ప్రయోగాత్మక దశలో ఒక్కో మొక్కకు సగటున 2,583 కిలోల టమాటాలు, 2,634 కిల్లో వంకాయలు కాసినట్లు చెప్పారు. ఈ నూతన విధానం పట్టణ శివారు ప్రాంతాలకు బాగా ఉపయోగపడుతుందని ఐసీఏఆర్ పేర్కొంది.

## ఇక ఆర్బీకేల్లోనూ... ఓ వాలంటీర్

అన్నదాతలకు వైఎస్సార్ ఆర్బీకేల ద్వారా నాణ్యమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించే లక్ష్యంగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది ఆర్బీకే కార్యకలాపాల్లో వాలంటీర్ల సేవలను వినియోగించాలని నిర్ణయించింది. ఇందుకోసం గ్రామాల్లో చురుగ్గా పనిచేసే వాంటీర్‌ను ఎంపిక చేసి వారికి ఆర్బీకే కార్యకలాపాలపై ప్రత్యేక శిక్షణ నివ్వబోతుందని, సాగు ఉత్పాదకాలను గ్రామస్థాయిలో రైతుల ముంగిటకు తీసుకెళ్లాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం 10,778 ఆర్బీకేలను ఏర్పాటు చేసింది. ఆర్బీకేల్లో ప్రస్తుతం 14,287 మంది సిబ్బంది సేవలందిస్తున్నారు. మెజార్టీ ఆర్బీకేల్లో ఒకరు లేదా ఇద్దరు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. గ్రామ స్థాయిలో బ్యాంకింగ్ సేవలందించే లక్ష్యంతో ప్రతి ఆర్బీకేకు ఓ బ్యాంకింగ్ కరస్పాండెంట్‌ను అనుసంధానించారు. ప్రతిరోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, తిరిగి సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. మిగిలిన సమయాల్లో పంటల నమోదు (ఈ-క్రాప్)తో పాటు రైతులకు అందించే వివిధ రకాల సేవల కోసం క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వెళ్తుంటారు. ఆ సమయంలో ఆర్బీకేలు మూసివేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆర్బీకేలో ఎవరో ఒకరు అందుబాటులో ఉండాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# సందర్శనలు - చైతన్య సదస్సులు

**వ్యవసాయ శాఖ వివిధ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు, చైతన్య సదస్సులు నిర్వహిస్తోంది. ఆ చిత్రాలు ఇక్కడ...**



బ్యాంకు రుణాలపై నాబార్డు అవగాహన



మహిళా రైతు దినోత్సవం



క్షేత్ర స్థాయిలో సూచనలు - పత్తిలో గులాబి రంగు పురుగు నివారణకు



తిరుపతి మండలంలో రైతు భరోసా కేంద్రాలను సందర్శించిన వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీమతి పూనం మాలకొండయ్య



కాంప్లెక్స్ ఎరువుల వాడకంపై రైతులలో అవగాహన

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# కర్షకులకు కానుకలు - పల్లెల్లో వేడుకలు

దీపావళి పండుగకు 10 రోజులు ముందుగానే అక్టోబరు 26న గౌ॥ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గారు రైతులకు 3 కానుకలు విడుదల చేశారు. 1) రైతు భరోసా సాయం, 2) సున్నా వడ్డీ పంట రుణాలకు వడ్డీ, 3) రైతు యంత్ర సేవా కేంద్రాలకు సబ్సిడీ సొమ్ము ఒకే రోజు విడుదల చేసి రైతుల పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. వివిధ జిల్లాల్లో విశేషాలివి...



రైతు భరోసా కేంద్రంలో ముఖ్యమంత్రి సందేశం వింటూ...



అనంతపురం జిల్లాలో చెక్కు ప్రదర్శన



ప్రకాశం జిల్లాలో...



కృష్ణా జిల్లా రైతు ప్రతినిధుల ఆనందం...



కర్నూలు జిల్లాలో 3 కానుకల చెక్కులు



శ్రీకాకుళం జిల్లాలో...

"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# క్యాబేజీ, కాలిఫ్లవర్ సాగు

శీతాకాలంలో సాగు చేసే కూరగాయలలో క్యాబేజీ మరియు కాలిఫ్లవర్ చాలా ముఖ్యమైనవి.

**వాతావరణం:** శీతాకాలంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో సాగు చేయవచ్చు. ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదయ్యే శీతల ప్రాంతాలలో రబీ చివరిలో మరియు ఖరీఫ్‌లో కూడా నాటుకోవచ్చు. అయితే ఉష్ణోగ్రతలను తట్టుకునే రకాలు సాగు చేసుకోవాలి.

## క్యాబేజి రకాలు

**స్వల్పకాలిక రకాలు :** పంటకాలం 60-70 రోజులు శీతాకాలంలో ఆలస్యంగా నాటుకోవడానికి అనువైనవి. గోల్డెన్ ఏకర్, ప్రైడ్ ఆఫ్ఇండియా, పూసాముక్త, ఎక్స్‌ప్రెస్, హరి రాణి గోల్ మొదలైనవి.

**మధ్యకాలిక రకాలు :** పంటకాలం 80-90 రోజులు, గడ్డలు మధ్యస్థ బరువుగా ఉంటాయి. గ్లోరీ ఆఫ్ ఎంక్‌జెన్, సెప్టెంబర్, పూసా డ్రమ్ హెడ్ మొదలైనవి.

**దీర్ఘకాలిక రకాలు :** పంటకాలం 110-120 రోజులు, గడ్డలు పెద్దగా ఉండి అధిక బరువు ఉంటాయి. లేట్ డ్రమ్ హెడ్

## కాలిఫ్లవర్ రకాలు

**స్వల్పకాలిక రకాలు :** పూలు మధ్యస్థంగా ఉండి 60-70 రోజులలో కోతకు వస్తాయి. ఎర్లీ కున్వరి, పూసాకట్కి, పూసాదీపాలి మొదలైనవి.

**మధ్యకాలిక రకాలు :** పూలు మధ్యస్థంగా ఉండి 80-95 రోజులు పంట కాలం కలిగి ఉంటాయి. ఇంప్రూవ్‌డ్ జపనీస్, పూసాహిమజ్యోతి, పూసా హైబ్రిడ్-2 మొదలైనవి.

**దీర్ఘకాలిక రకాలు :** పూలు పెద్దగా ఉండి 110-120 రోజులు పంట కాలం కలిగి ఉంటాయి, పూసా సింథటిక్, పూసా శుభ్ర, పూసా స్నోబాల్, పూసా స్నోబాల్-1 మొదలైనవి.

ఇవేకాక ప్రవేట్ కంపెనీలు విడుదల చేసిన చాలా రకాలు అందుబాటులో ఉన్నాయి.

## నేలలు

నీటి పారుదల కలిగి ఉండి, మురుగునీరు పోవు సౌకర్యం గల నల్ల రేగడి నేలలు, ఎర్ర నేలలు బాగా అనుకూలం. ఉదజని సూచిక 5.5-6.5 మధ్య ఉంటే బాగా అనుకూలం.

**విత్తన మోతాదు:** 120-200గ్రాములు ఎకరాకు.

**నాటే దూరం:**

స్వల్పకాలిక రకాలు: 60 × 30 లేదా 60×45 సెం.మీ

మధ్యకాలిక రకాలు: 60 × 50 సెం.మీ

దీర్ఘకాలిక రకాలు: 60 × 60 సెం.మీ

21 రోజుల వయస్సు నారును ప్రధాన పొలంలో నాటాలి ముదురునారు నాటితే చిన్న పువ్వులు/గడ్డలు ఏర్పడతాయి. మొక్క చివర పెరిగే భాగం దెబ్బతినకుండా చూడాలి.

**కలుపు నివారణ :** నాటిన 48 గంటల లోపు పెండి మిథాలిన్ అనే మందును ఎకరాకు 1.2 లీ. 200 లీటర్ల నీటిలో కలిపి నేలలో తేమ ఉన్నపుడు పిచికారి చేసుకోవాలి.

**నీటి యాజమాన్యం :** నాటిన వెంటనే నీరు పెట్టాలి. నల్లరేగడి నేలలో 10 రోజులకొకసారి మరియు తేలిక నేలల్లో 6 రోజులకొకసారి నీటిని పెట్టాలి. డ్రిప్ ద్వారా నీటిని ఇస్తే మంచి దిగుబడి సాధించవచ్చు.

**ఎరువుల యాజమాన్యం :** అఖరి దుక్కిలో ఎకరాకు 8-10 టన్నుల పశువుల ఎరువుతో పాటు 200 కిలోల వేపపిండి, 2కిలోల అజోస్పైరిల్లం, 2కిలోల ఫాస్ఫోబాక్టీరియా, 60-80 కిలోల భాస్వరం, 40 కిలోల పొటాష్ ఇచ్చే ఎరువులు వేయాలి. రసాయనిక ఎరువులను జీవన ఎరువులతో కాకుండా విడిగా వేయాలి.

24-32 కిలోల నత్రజని ఎరువును 2 లేదా 3 దఫాలుగా వేయాలి. నాటిన 30 మరియు 60 రోజుల తరువాత వేయాలి. దీర్ఘకాలిక రకాలకు 75-80 రోజులకు 3వ దఫా ఎరువులు వేయాలి. పైపాటు నత్రజని ఎరువుతో పాటుగా పొటాష్ ఎరువులను కూడా వేసుకుంటే గడ్డ లేదా పువ్వు నాణ్యత, నిలువ గుణం పెరుగుతుంది.

**అంతర కృషి :** రెండు లేదా మూడు సార్లు అంతర కృషి చేయాలి 2-3 సార్లు బోదెలను పైకి ఎగదోయాలి. మొక్కల మధ్య ఉన్న మట్టిని కదిలించడం ద్వారా మొక్కలకు గాలి బాగా తగిలి ఆర్యోగంగా ఉంటాయి.

**సమగ్ర సస్యరక్షణ :**

- ఎత్తైన నారు మడులు లేదా ప్రోట్రేలలో షేడ్‌నెట్‌ల క్రింద పెంచిన నారును నాటుకోవాలి.
- ప్రధాన పొలంలో నాటేటపుడు ప్రతి 20 వరుసల క్యాబేజి లేదా కాలిఫ్లవర్‌తో పాటుగా ఆవాలు రెండు వరుసలు ఎర పంటగా వేయాలి.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



- ఆవ పంటపై ఆశించిన పురుగుల నివారణకు డైక్లోరోవాస్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నాటిన తరువాత 30 మరియు 45 రోజులకు 5% వేప గింజల కషాయం లేదా వేపనూనె 10000 పి.పి.ఎమ్ 1 మి.లీ. 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- అంతర పంటగా క్యారెట్ వేయడం వల్ల డైమండ్ రెక్కల పురుగు తక్కువగా ఆశించే అవకాశం ఉంటుంది.
- అవసరాన్ని బట్టి 10 రోజుల వ్యవధిలో రసం పీల్చే పురుగుల నివారణకు అంతర్వాహిక కీటక నాశినిఅయిన డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

## సమగ్ర సస్య రక్షణలో భాగంగా

- పొలంలో అక్కడక్కడా ఆముదం మొక్కలు వేసి ఆకులపైనున్న గుడ్ల సంచులను ఏరి నాశనం చేయాలి.
- పురుగుల ఉనికిని గమనించడానికి పొలంలో 4-6 చొప్పున లింగాకర్షక బుట్టలను పెట్టాలి.
- యన్.పి.వి. వైరస్ ద్రావణాన్ని 250 యల్.ఇ. 200 లీ. నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలి.
- ఎకరానికి 20 చొప్పున పక్షి స్థావరాలను ఏర్పాటు చేయాలి.
- 1 కిలో తవుడు + 100 గ్రాముల బెల్లం + 100 మి.లీ. క్లోరోపైరిఫాస్ తగినంత నీటిలో కలిపి చిన్న చిన్న ఉండలు చేసి పొలంలో అక్కడక్కడా సాయంత్రం వేళల్లో పెట్టాలి.
- అత్యవసర పరిస్థితులలో డైమండ్ రెక్కల పురుగు మరియు పొగాకు లద్దె పురుగు నివారణకు నోవల్యూరాన్ 1 మి.లీ. లేదా స్పైనోశాడ్ 0.3 మి.లీ/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

## తెగుళ్ళ నివారణ:

- నారు మడులలో ఆశించే నారుకుళ్ళు తెగులు నివారణకు థైరమ్ 2 గ్రా. లేదా ట్రైకోడెర్మా కల్చర్ 4 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి.
- నారు కుళ్ళు తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./ లీటరు నీటికి కలిపిన ద్రావణంలో ముంపుగా తడపాలి.











- ఆకుపై వచ్చే మచ్చ తెగులు నివారణకు కార్బండిజం 1 గ్రా. లీటరు నీటికి పిచికారీ చేయాలి.

## ఇతర సమస్యలు:

- **బట్టనింగ్:** కాలీఫ్లవర్‌లో ముదురు నారు నాటడం, ఎరువుల మోతాదు సరిపోనపుడు చిన్న చిన్న పూలు ఏర్పడతాయి. దీని నివారణకు ముదురు నారును నాట కుండా సమతుల ఎరువులను అందించాలి.
- **రైసీనెస్:** వాతావరణంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నపుడు పువ్వులు వదులుగా విచ్చుకున్నట్లుగా వచ్చి మార్కెట్‌కు పనికిరావు. నివారణకు అధిక ఉష్ణోగ్రతలను తట్టుకొనే రకాలను వేసుకోవాలి. పువ్వులను సరైన సమయంలో కోయాలి.
- **బ్రౌనింగ్:** క్షార నేలల్లో పెంచే పంటలో బోరాన్ లోపం ఎక్కువగా ఉండి పువ్వులు పైన గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. నివారణకు ఆఖరి దుక్కిలో 8-10 కి. గ్రా./ ఎకరానికి బోరాక్స్ వేయాలి. 3గ్రా బోరాక్స్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- **మొనకాలుడు:** క్యాబేజీ గడ్డలో లోపల ఆకుల చివరలు నల్లగా మాడిపోయి గడ్డలు వదులుగా వుంటాయి. కాల్షియం లోపం దీనికి కారణం. నివారణకు మొక్క పెరుగుదల దశలో లీటరు నీటికి 5 గ్రా॥ చొప్పున కాల్షియంనైట్రేట్ పిచికారి చేయాలి.
- **కొరడా తెగులు:** మాలిబ్డినం ధాతులోపం వలన ఆకులు పసుపు రంగులోకి మారి అంచులు తెల్లబడతాయి. లోపం తీవ్రంగా వుంటే ఒక్క మధ్య ఈనె మాత్రమే వుంటుంది. దీనిని 'కొరడా తెగులు' అంటారు. నివారణకు ఎకరాకు 400 గ్రా॥ సోడియం లేదా అమ్మోనియం మాలిబ్డేట్ 200 లీ. నీటితో కలిపి పిచికారి చేయాలి.

**డా॥ ఎమ్. రవీంద్రబాబు,** సీనియర్ శాస్త్రవేత్త,
**డా॥ టి. థాంప్సన్,** రీసర్చ్ అసోసియేట్,
ఉద్యాన పరిశోధనా స్థానం, వెంకటరామన్నగూడెం
**డా॥ ఆర్. వి. యస్. కె. రెడ్డి,** పరిశోధన సంచాలకులు,
డా॥ వై. యస్. ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, వెంకటరామన్నగూడెం.

# టమోటాలో సూది పురుగు- యాజమాన్యం

టమోటాలో సూది పురుగు (టూటా అల్సోల్యూట) 2015 సంవత్సరంలో డా. వై. యస్. ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు చిత్తూరు జిల్లాలో సర్వే చేసే సమయంలో ఈ పురుగుని మొదటగా గమనించారు, తర్వాత ఈ పురుగు ఇతర జిల్లాలకు కూడా వ్యాపించింది. టొమాటో పంట కాకుండా ఈ పురుగు బంగాళ దుంప, వంగ మరియు పొగాకు మొదలైన పంటలను, అలాగే సొలనేసి కుటుంబానికి చెందిన ఉమ్మెత్త, కామంచి వంటి కలుపు మొక్కలను ఆశిస్తుంది.

**జీవిత చక్రం:** పెద్ద పురుగులు మెరిసే గోధుమ రంగులో ఉంటాయి. తల్లి పురుగు ఆకులు, మొగ్గలు, కాండం మరియు పచ్చి కాయల వృంతాల కింద 300 గ్రుడ్లు దాకా పెడతాయి. ఈ గ్రుడ్లు అండాకారంలో, లేత పసుపు రంగులో ఉండి 7 రోజుల పొదిగే కాలం కలిగి ఉంటాయి. తాజాగా పొదిగిన పిల్ల పురుగులు(లార్వా) లేత పసుపు నుంచి ఆకుపచ్చ రంగులో ఉంటాయి. పిల్ల పురుగులు అభివృద్ధి చెందుతున్న కొద్దీ ముదురు ఆకుపచ్చ రంగులోకి మారుతాయి. ఈ పురుగు జీవిత చక్రంలో లార్వాలో నాలుగు దశలు (ఇన్‌స్టార్లు) ఉంటాయి. ఈ పిల్ల పురుగు (లార్వా) దశ 8 రోజుల్లో పూర్తవుతుంది. పరిపక్వ లార్వ ప్యూపాదశ కోసం మట్టిలోకి జారి, సిల్కెన్ కకూన్ లో కోశస్థ (ప్యూపేషన్) దశకు చేరుతుంది. ఈ కోశస్థ దశ 10 రోజులు ఉంటుంది. గ్రుడ్డు నుండి రెక్కల పురుగు వరకు మొత్తం జీవిత కాలం 24-38 రోజుల్లో





పూర్తి చేసుకుంటూ, ఒక సంవత్సరంలో 10-12 తరాలు ఉత్పత్తి చేస్తుంది. తల్లి రెక్కల పురుగులు 10-15 రోజులు జీవిస్తాయి.

## నష్ట పరిచే విధానం:

- గ్రుడ్లు పొదిగిన తరువాత, చిన్న పిల్ల పురుగులు ఆకులలోనికి చొచ్చుకుపోయి, పత్ర హరితం తింటూ పెరుగుతాయి కొన్ని సార్లు పువ్వులు మరియు కాండంను కూడా ఆశిస్తుంది.
- ఒకటి కంటే ఎక్కువ లార్వా ఉన్నట్లైతే మొత్తం ఆకులు ఎండిపోవడం జరుగుతుంది.
- పిల్ల పురుగులు పండ్లలోకి ప్రవేశించటం వలన చిన్న సూది లాంటి రంధ్రాలు ఏర్పడతాయి.
- పండ్ల మీద రంధ్రాలు ఏర్పడటం వలన శిలీంద్ర తెగులు కూడా ఆశిస్తుంది.

## యాజమాన్య పద్ధతులు:

- పంట కోసిన వెంటనే పొలాలను దున్నడం ద్వారా మట్టిలో ఉన్న కోశస్థదశను నాశనం చేయవచ్చు.
- కొత్త పంటను నాటడానికి కనీసం ఆరు వారాల ముందు పొలాన్నిదుక్కి చేసి ఉంచాలి.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

- బెండ, బీన్స్, క్యాబేజ్, కాలీఫ్లవర్, ఆకుకూరలు మొదలైన కూరగాయ పంటలతో పంట మార్పిడి చేయాలి.
- ప్రధాన పొలంలో నారు నాటే ముందు ఒక ఎకరానికి వేప పిండి 200 కిలోలు వేసుకోవాలి.
- నర్సరీలో నైలాన్ నెట్ (200 మెష్ సైజు) క్రింద పెంచిన, ఆరోగ్య వంతమైన టమాట నారును ఎంచుకోవాలి.
- టమాట నారును ప్రధాన పొలంలో నాటే ముందు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి. లీ. ఒక లీటరు చొప్పున



కలిపిన మందు ద్రావణంలో నారు ముంచి నాటుకోవాలి.
- ఈ పురుగు ఉధృతి గమనించటానికి 4-5 లింగాకర్షక బుట్టలు ఒక ఎకరానికి అమర్చుకోవాలి.
- సూది పురుగు గ్రుడ్డు దశలో ట్రైకోగ్రామ్మ బదనికలు 18,000/ఎకరానికి చొప్పున వారం రోజుల వ్యవధిలో, 3-4 సార్లు విడుదల చేయాలి.
- మొదటగా సూది పురుగు గమనించిన వెంటనే వేపగింజల కషాయం 5% (5 కిలోల వేప గింజలు 100 లీటర్ల నీటిలో) లేదా అజాడిరక్టిన్ 10000 పి.పి.ఎమ్ 2-3మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి, మరియు పురుగు నష్టం కొనసాగితే ఎండోకార్బ్ 0.8మి.లీ./లీ. లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 0.3మి.లీ./లీ. లేదా ఫ్లూబెండిమైడ్ 0.2 గ్రా./లీ. లేదా స్పైనోసాడ్ 0.35 మి.లీ./లీ. (75మి.లీ./ఎకరానికి) లేదా సయాంట్రనిలిప్రోల్ 0.3మి.లీ./లీ. (60 మి.లీ./ఎకరానికి) 15 రోజుల వ్యవధిలో మూడు సార్లు పిచికారి చేసినట్లయితే పురుగుని సమర్ధవంతంగా నివారించుకోవచ్చు.







డా॥ డి. శ్రీనివాస రెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త,
చీని నిమ్మ పరిశోధన స్థానం, తిరుపతి
డా॥ ఎల్. ముకుంద లక్ష్మి, సీనియర్ శాస్త్రవేత్త,
చీని నిమ్మ పరిశోధన స్థానం, తిరుపతి
డా॥ టి. రాజశేఖరం, సీనియర్ శాస్త్రవేత్త,
చీని నిమ్మ పరిశోధన స్థానం, తిరుపతి
డా॥ ఆర్. నాగరాజు, ప్రధాన శాస్త్రవేత్త,
చీని నిమ్మ పరిశోధన స్థానం, తిరుపతి
డా॥ ఆర్. వి. యస్. కె. రెడ్డి, పరిశోధన సంచాలకులు,
డా॥ వై. యస్. ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం,
వెంకటరామన్నగూడెం.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

# చిలగడ దుంపలో మేలైన రకములు - వాటి వివరములు

**పోషక విలువలు :** మిగిలిన దుంప పంటలతో పోల్చుకుంటే చిలగడ దుంపలో పోషకాల శాతం చాలా ఎక్కువ. దీనిలో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండి పీచు పదార్థం కూడా అధికంగా కలిగి ఉంటుంది. అలాగే ఇనుము శాతం కూడా అధికంగా ఉంటుంది. తరచూ వీటిని తీసుకోవడం వల్ల ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాల సంఖ్య పెరిగి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వీటిలోని బీటా కెరోటిన్ కంటి చూపు స్పష్టంగా ఉండేందుకు దోహద పడుతుంది. వీటిలో ఉండే ఆంటీ ఆక్సిడెంట్లు కాన్సర్ కారకాలతో పోరాడుతాయి. అలాగే కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు మరియు పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వలన మధుమేహంతో బాధపడేవారికి మరియు బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తాయి.

**వివిధ రకములు :** చిలగడదుంపలో ప్రధానంగా తెలుపు కండ కలిగిన రకములు మరియు నారింజ / పసుపు రంగు కలిగిన రకములు అని ప్రధానంగా విభజించవచ్చు.

**తెలుపు కండ కలిగిన రకములు :** 1. సామ్రాట్, 2. శ్రీభద్ర, 3. కళింగ, 4. కిషన్

**నారింజ/పసుపు రంగు కలిగిన రకములు :** 1. కిరణ్, 2. గౌరి, 3. భూ కాంతి (సి.ఐ.పి.440127), 4. భూ సోనా (ఎస్.టి.-14), 5. కమల సుందరి, 6. భూజా (సి.ఐపని. ఎస్.డబ్ల్యు.ఎ-2)

**సామ్రాట్ :** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి విడుదల చేయబడ్డ రకము. తక్కువ కాలపరిమితి (100-120 రోజులు)తో అధిక దిగుబడినిచ్చే రకము (సరాసరి దిగుబడి 7-8 టన్నులు). సంవత్సరం పొడవునా సాగుకు అనువైనది, అయితే రబీలో వేసిన పంట అధిక దిగుబడి నిస్తుంది. దుంపలు తెల్లగా ఉండి కండ కూడా తెలుపుగా ఉంటుంది. కొంతవరకూ నీటి ఎద్దడిని తట్టుకుంటుంది. కెరోటిన్ 4.8 మి.గ్రా. ప్రతి 100 గ్రా॥ దుంపలో ఉంటుంది.




**శ్రీభద్ర :** అఖిలభారత దుంప పంటల పరిశోధనాసంస్థ, త్రివేంద్రం నుండి విడుదల చేయబడిన రకము. తక్కువ కాల పరిమితి గల అధిక దిగుబడి నిచ్చే రకము. ఖరీఫ్‌లో సాగుచేయడానికి అనువైన రకము. దుంపలు లేత గులాబీ రంగులో ఉండి కండ తెలుపురంగులో ఉంటుంది. కెరోటిన్ 1.0 మి.గ్రా. ప్రతి 100 గ్రా॥ దుంపలో ఉంటుంది. ముక్కు పురుగును తట్టుకొనలేదు. సరాసరి దిగుబడి - ఎకరానికి 8-9 టన్నులు.



**కళింగ :** కేంద్రీయ దుంప పంటల పరిశోధనా సంస్థ ప్రాంతీయ కేంద్రం, భువనేశ్వర్ నుండి విడుదల చేయబడ్డ రకము. మధ్యస్థ కాలపరిమితి (105-110 రోజులు) గల రకము. దుంపలు గులాబీ రంగులో ఉండి కండ తెలుపుగా ఉంటుంది. ఖరీఫ్ మరియు రబీలో సాగుచేసుకోవడానికి అనువైన రకము. ముక్కు పురుగును తట్టుకొనలేదు. సరాసరి దిగుబడి ఎకరానికి 6.5 నుండి 7 టన్నులు.




**కిషన్ :** కేంద్రీయ దుంప పంటల పరిశోధనా సంస్థ ప్రాంతీయ కేంద్రం, భువనేశ్వర్ నుండి విడుదల చేయబడ్డ రకము. కాలపరిమితి 110-112 రోజులు. దుంప గులాబీ రంగులో ఉండి కండ లేత గోధుమ రంగులో ఉంటుంది. ఖరీఫ్ మరియు రబీలలో సాగుచేయుటకు అనువైన రకము. కొమ్ము పురుగును తట్టు కుంటుంది. నీటి ఎద్దడిని తట్టుకునే రకము. సరాసరి దిగుబడి 6.5-7 టన్నులు / ఎకరానికి.




**నారింజ రంగు కలిగిన రకములు :** నారింజ లేదా పసుపు రంగు కండ కలిగిన రకములలో ప్రధానంగా బీటా కెరోటిన్ శాతం అధికంగా ఉండి కంటి చూపు స్పష్టంగా ఉండేందుకు ముఖ్యంగా చిన్నపిల్లలలో విటమిన్ 'ఎ' లోపం వల్ల ఏర్పడే అంధత్వాన్ని నివారించడానికి ఎంతో దోహదపడుతుంది. అంతేకాకుండా వీటిలో అధిక సంఖ్యలో ఆంటీ ఆక్సిడెంట్లు ఉండి కాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఎంతో సహాయపడుతుంది.

**కిరణ్ :** ఇది ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి విడుదల చేయబడ్డ రకము. సంవత్సరమంతా సాగు చేయడానికి అనువైన, అధిక దిగుబడి నిచ్చే మధ్యకాలిక రకము (110-130 రోజుల కాలవ్యవధి). దుంపలు లేత గులాబీ రంగులో ఉండి కండ నారింజ రంగులో



"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

ఉంటుంది. దుంపలు త్వరగా ఊరే లక్షణాన్ని కలిగి ఉండటం వల్ల చాలా వరకు కూడా ముక్కు పురుగు వల్ల కలిగిన నష్టాన్ని అధిగమిస్తుంది. బీటా కెరోటిన్ శాతం అధికంగా (4.5 మి.గ్రా./100గ్రా.) ఉండటం వల్ల చిన్నపిల్లలకు తరచుగా ఇచ్చినట్లయితే బాల్యంలో వచ్చే అంధత్వాన్ని సమర్ధవంతంగా నివారిస్తుంది. కొంచెం తక్కువ సారం గల నేలల్లో కూడా సాగు చేయడానికి అనువైన రకము. సరాసరి దిగుబడి - ఎకరానికి 8 టన్నులు.

**గౌరి :** కేంద్రీయ దుంప పంటల పరిశోధనా సంస్థ ప్రాంతీయ కేంద్రమైన భువనేశ్వర్ నుండి విడుదల చేయబడ్డ సంకర రకము. దుంపలు లేత పసుపు రంగులో ఉండి కండ నారింజ రంగులో ఉంటుంది. బెట్టను కొంతవరకు తట్టుకుంటుంది. కానీ ముక్కుపురుగును తట్టుకోలేదు. ఖరీఫ్ మరియు రబీ కాలంలో సాగుచేయడానికి అనువైన రకము. బీటా కెరోటీన్ ఎక్కువగా ఉంటుంది. (4.5-5.5 మి.గ్రా/100 గ్రా.). కాల వ్యవధి - 110-120 రోజులు. సరాసరి దిగుబడి - 7.5 టన్నులు / ఎకరానికి



**భూకాంతి :** కేంద్రీయ దుంప పంటల పరిశోధనా సంస్థ ప్రాంతీయ కేంద్రమైన భువనేశ్వర్ నుండి విడుదల చేయబడ్డ సంకర రకము. దుంపల పై భాగము మరియు కండ లేత పసుపురంగులో ఉండి బీటా కెరోటిన్ శాతం అధికంగా (6.5 మి.గ్రా/100 గ్రా.) ఉంటుంది. ఖరీఫ్ మరియు రబీలో సాగుచేయుటకు అనువైన రకము. అదేవిధంగా మెట్ట ప్రాంతాలు, దిగువ ప్రాంతాలు మరియు కోస్తా ప్రాంతాలలో సాగుచేయుటకు అనువైన రకము. ముక్కు పురుగును సమర్ధవంతంగా తట్టుకుంటుంది. నీటి ఎద్దడిని మరియు క్షార గుణాన్ని తట్టుకుని అధిక దిగుబడి నిచ్చే రకము. కాల వ్యవధి - 105-110 రోజులు. సరాసరి దిగుబడి - ఎకరానికి 12 టన్నులు.



**భూసోనా :** కేంద్రీయ దుంప పంటల పరిశోధనా సంస్థ ప్రాంతీయ కేంద్రమైన భువనేశ్వర్ నుండి విడుదల చేయబడ్డ రకము. దుంపలు పసుపు రంగులో ఉండి కండ ముదురు నారింజ రంగులో ఉండి బీటా కెరోటిన్ శాతం (14 మి.గ్రా / 100 గ్రా.) అధికంగా కలిగి ఉంటుంది. ఖరీఫ్ మరియు రబీ కాలాలలో సాగు చేయగల రకము. బెట్టను మరియు క్షార గుణాన్ని తట్టుకుంటుంది. కాల వ్యవధి 105-110 రోజులు. ముక్కుపురుగును సమర్ధవంతంగా తట్టుకుంటుంది. బీటా కెరోటిన్ శాతం అధికంగా ఉండటం వల్ల పోషకాహార భద్రత కల్పించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. సరాసరి దిగుబడి - ఎకరానికి 8 టన్నులు.



**కమల సుందరి :** బిధాన్ చంద్రకృషి విశ్వ విద్యాలయం, పశ్చిమ బెంగాల్ నుండి విడుదల చేయబడిన అధిక దిగుబడి నిచ్చే మధ్యకాల రకము. దుంపలు నారింజ రంగులో ఉండి కండ భాగం ముదురు నారింజ రంగులో ఉంటుంది. 100 గ్రా. దుంపలో బీటా కెరోటిన్ 8.2 మి.గ్రా. మరియు 'సి' విటమిన్ 17.74 మి.గ్రా. కలిగి ఉంటుంది. కాల వ్యవధి 110-120 రోజులు. రబీలో సాగు చేసుకోవడానికి అనువైన రకము. తేలిక నేలల్లో నీటి వసతి తక్కువగా ఉండే ప్రాంతాలలో సాగు చేసుకోవడానికి అనువైన రకము. సరాసరి దిగుబడి ఎకరానికి 8.5 టన్నులు.



**భూజా :** కేంద్రీయ దుంప పంటల పరిశోధనా సంస్థ ప్రాంతీయ కేంద్రమైన భువనేశ్వర్ నుండి విడుదల చేయబడ్డ రకము. దుంపలపై భాగము మరియు కండ లేత పసుపురంగులో ఉండి బీటా కెరోటిన్ శాతం అధికంగా (6.5 మి.గ్రా. నుండి 7.0 మి.గ్రా ప్రతీ 100 గ్రాముల దుంప) ఉంటుంది. ఖరీఫ్ మరియు రబీలో సాగుచేయుటకు అనువైన రకము. అదేవిధంగా మెట్ట ప్రాంతాలు, దిగువ ప్రాంతాలు మరియు కోస్తా ప్రాంతాలలో సాగుచేయుటకు అనువైన రకము. నీటి ఎద్దడిని మరియు క్షార గుణాన్ని తట్టుకుని అధిక దిగుబడి నిచ్చే రకము. కాల వ్యవధి - 105-110 రోజులు. సరాసరి దిగుబడి - ఎకరానికి 8-9 టన్నులు.



**భూకృష్ణ :** కేంద్రీయ దుంప పంటల పరిశోధనా సంస్థ ప్రాంతీయ కేంద్రమైన భువనేశ్వర్ నుండి విడుదల చేయబడ్డ రకము. దుంపల పై భాగము మరియు కండ ఊదా రంగులో ఉండి ఆంతోసైనిన్లు అధికంగా కలిగి ఉంటుంది. రబీలోసాగుచేయడానికి అనువైన రకము. ఆంతోసైనిన్లు అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని కలిగించే లక్షణం ఉంది. కాల వ్యవధి - 105-110 రోజులు. సరాసరి దిగుబడి - ఎకరానికి 5 నుండి 6 టన్నులు.



**డా. కె. మమత,** ప్రధాన శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధనా స్థానం, కొవ్వూరు, **డా. ఎమ్. జానకి,** శాస్త్రవేత్త, **శ్రీమతి ఎ. పావని ప్రియాంక,** టెక్నికల్ అసిస్టెంట్, ఉద్యాన పరిశోధనా స్థానం, పెద్దాపురం, **డా. ఆర్.వి.ఎస్.కె. రెడ్డి,** పరిశోధనా సంచాలకులు, డా. వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, వెంకటరామన్నగూడెం.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# పందిరి దొండ సాగుతో లాభాలు

**మేదరమెట్ల వెంకటేశ్వర్లు,** వీర్నకొల్లు గ్రామము, కలిగిరి మండలం, నెల్లూరు జిల్లా

నెల్లూరు జిల్లా కలిగిరి మండలం వీర్నకొల్లు మరియు నాగసముద్రం గ్రామములలో గత కొన్ని ఏళ్లుగా పందిరి దొండ సాగుచేస్తూ మంచి లాభాలను గడిస్తున్నారు.

సాంప్రదాయంగా నాగిరెడ్డిపాలెం సెంటరు కూరగాయల మార్కెటుకు ప్రసిద్ధి. కొంతమంది దళారులు కలిగిరి, కొండాపురం, వింజమూరు గ్రామాల్లోని దోస, బీర, కాకర, వంగ, బెండ, పచ్చిమిరప, గోరుచిక్కుడు సేకరించి నెల్లూరు మార్కెటుకు అమ్ముతున్నారు. 15 సంవత్సరాలక్రితం ఉద్యానవనశాఖ సబ్సిడీ ప్రోత్సాహకులతో వీర్నకొల్లు గ్రామానికి చెందిన మేదరమెట్ల వెంకటేశ్వర్లు అనే రైతు మొదటిసారి పందిరి దొండ సాగు చేసి మంచి లాభాలను గడించారు. అతనిని చూచి ప్రేరణ పొంది ఇతర రైతులు కూడా పందిరిదొండ, బీర, కాకర, సాగు చేస్తున్నారు.

ముఖ్యంగా ఈ పందిరిదొండ ఒకసారి నాటితే 3 సంవత్సరాలు కాపునిస్తుంది. వరుసల మధ్య 15 అడుగులు ఖాళీ ఉండటం వలన అంతర పంటలు కూడ వేసుకోవచ్చు. వరుసల మధ్య ఖాళీ ఉండటం, ఎత్తు 6 అడుగులు ఉండటం చేత మిని ట్రాక్టరుతో అంతర సేద్యం కూడా చేస్తున్నారు. ఈ దొండ నాటిన 2 నెలలకు కాపునిస్తుంది. కాని మూడవ నెలనుండి లాభదాయకంగా ఉండే దిగుబడి వస్తుంది. వారానికి ఒకసారి ఎకరాకు 14 క్వింటాళ్ళు సగటు దిగుబడి వస్తుంది. ఈ విదంగా నాటిన రెండు సంవత్సరాల వరకు వారానికి 14 క్వింటాళ్ళు చొప్పున దిగుబడి వస్తుంది. మూడవ సంవత్సరం మాత్రం వారానికి 7 క్వింటాళ్ళు దిగుబడి వస్తుంది. ఒక మనిషి రోజుకు 1.5 క్వింటాళ్ళు కోస్తారు. కూలి రూ. 200/- అవుతుంది.

## ఖర్చు, లాభము వివరాలు :-

ఎకరాకు 8 - 10 అడుగుల స్తంభాలు అంటే 2 అడుగులు భూమి లోపలికి, 6 అడుగులు భూమి పైన ఉండేలా చూసుకోవాలి. అలా ఎకరాకు 200 - 220 రాతి స్తంభాలు పడతాయి.

| | | |
|---|---|---|
| స్తంభాల ఖర్చు @ రూ. 350 | : | 220 × రూ. 350 = రూ. 77,000/- |
| తీగ ఖర్చు | : | (8 mm -10 mm guage) రూ. 75,000/- |
| కూలీల ఖర్చు | : | రూ. 50,000/- |
| వెదురు బొంగుల ఖర్చు | : | రూ. 18,000/- |
| మొత్తం శాశ్వత పందిరి నిర్మాణం ఖర్చు | : | రూ. 2,20,000/- |
| దొండ విత్తనపు గడ్డలు ఖర్చు | : | రూ. 4,000/- |
| నాటు కూలి | : | రూ. 1,000/- |
| పురుగుమందులఖర్చు (సంవత్సరానికి) | : | రూ. 60,000/- |
| ఎరువులఖర్చు(సంవత్సరానికి) | : | రూ. 50,000/- |
| మొదటి సంవత్సరం మొత్తం ఖర్చు | : | రూ. 3,35,000/- |



దిగుబడి వారానికి ఎకరాకు 14 క్వింటాళ్ళు దిగుబడి వస్తుంది.

| | | |
|---|---|---|
| మొదటి సంవత్సరానికి కోతలు 36 × 14 | : | 504 క్వింటాళ్ళు (50400 కిలోలు) |
| కిలో రూ. 10/- చొప్పున మొత్తం అమ్మకం ధర | : | 50400 కిలోలు × రూ. 10 = రూ. 5,04,000/- |
| కోత కూలి 1.5 క్వింటాళ్ళకు | : | రూ. 200/- |
| మొత్తం కోత కూలి | : | రూ. 67,200/- |
| కోత కూలి పోను మిగిలిన లాభం | : | రూ. 4,36,800/- |
| లాభము | : | రూ. 4,36,800 - రూ. 3,35,000 × రూ. 1,01,800/- |

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

రైతు విజయగాధ :

# పొలంబడితో వరిలో అధిక దిగుబడి

**అప్పారి చిన్నవెంకటరమణ,** నల్లమిల్లి, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా

ప్రస్తుత రోజులలో వ్యవసాయ ఖర్చులు అధికంగా పెరిగిపోవటం మరియు నూతన శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించక పోవడంవలన సరైన దిగుబడులు రా క రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది. కావున ఇలాంటి సమయంలో డా,వై.యస్.ఆర్ పొలంబడి కార్యక్రమము" సమగ్ర పంటల యాజమాన్యం అమలుచేస్తూ, రైతులకు నూతన వ్యవసాయ మెళకువలు నేర్పడం, రైతులు చేపట్టే సమగ్ర పంటల యాజమాన్యం లో ఉత్తమమైన పర్యావరణ హితమైన శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల్ని ఆచరించి సాగు ఖర్చు తగ్గించడమే గాక పంటల ఉత్పత్తులు పెంచడం జరుగుతుంది. ఈ పొలంబడి ద్వారా సమగ్ర పంటల సాగులోరైతులను శాస్త్రీయపరంగా నిష్ణాతునిగా చేసి ఏఏ శాస్త్రీయ పద్ధతులు ఆచరించాలనే ప్రజ్ఞను కలుగచేయుట, ఆర్థికంగా నిర్ణయాత్మక శక్తిని పెంచుట,తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి సాధించుట, ఎక్కువ లాభం పొందుట, పంట దిగుబడులను స్థిరీకరించుట, పర్యావరణమును పరిరక్షించుట,పొలంబడియొక్క ముఖ్య ఉద్దేశ్యాలు. సేంద్రియ పద్ధతులలో పంట పండించుట. విత్తన మొలకశాతం పరీక్షించడం. సుడోమోనాస్ తో విత్తన శుద్ధి చేయించడం. చదరపు మీటరు 33 కుదుళ్ళు ఉండేవిధంగా



నాటించడం. తక్కువ వయస్సు గల నారును (18 నుండి 20 రోజుల నారు) పైపైన నాటించుట. పొలం పరిసరాల విశ్లేషణ ద్వారా చీడ, పీడలను గుర్తించి పురుగు మందులకు బదులుగా కషాయాలను వాడటం. శత్రు మరియు మిత్రపురుగులు గుర్తించి పంటకు మేలు చేసే మిత్ర పురుగులను సంరక్షించడం. కలుపు యాజమాన్య పద్దతులు పాటించి పంట వేసిన 40 రోజుల తరువాత మనుషులతో కలుపు తీయించడం. పొలంగట్లు పై ఎరపంటగా బంతి, కందిపంటలను పండించడం. లింగాకర్షక బుట్టలు ఎకరానికి 5 ఎరలు పెట్టడం. పొలంలో పక్షిస్థావరాలను ఏర్పాటు చేయుట.

**ఫలితాలు :**

| వ.సం. | విషయం | పొలంబడి | రైతు ఆచరించు విధానం | వ్యత్యాసం |
|---|---|---|---|---|
| 1. | వ్యవసాయ ఖర్చులు (రూ.లు) | 24960 | 28100 | 3140 |
| 2. | దిగుబడి (ఎకరాకు) (క్వింటాలు) | 33.75 | 30.753 | (పంట నష్టం జరుగలేదు) |
| 3. | మొత్తం ఆదాయం | 63810 | 58138 | 5672 |
| 4. | నికర ఆధాయం | 38850 | 30038 | 8812 |
| 5. | ఖర్చు ఆదాయల నిష్పతి | 1:2.55 | 1:2.06 | |
| 6. | సేంద్రీయ ఎరువులు | 5 టన్నులు | - | - |
| 7. | రసాయనిక ఎరువులు | 80 KGS యూరియా<br>50 DAP<br>40 KGS MOP | 130 kgs యూరియా<br>150 kg భాస్వరం<br>50 kg పొటాష్ | -<br>-<br>- |
| 8. | క్రిమిసంహారక మందుల వినియోగం & పిచికారి సంఖ్య | అవసరాన్ని బట్టి 2 నుండి 3 సార్లు | పురుగు మందులు 5 నుండి 6 సార్లు | 2 నుండి 4 సార్లు అధికం |
| 9. | చీడ పీడల ఉధృతి | తక్కువ | ఎక్కువ | - |
| 10. | పంట సాధారణ ఆరోగ్య స్థితి | ఆరోగ్యవంతమైన నాణ్యత గల పంట | సాధారణపంట | - |

"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# డిసెంబరు మాసంలో డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం - రైతుల సలహా కేంద్రం ద్వారా ఫోన్ - ఇన్ కార్యక్రమాల వివరాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 01.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | అరటి ఎగుమతికి పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు | డా. రవీంద్ర కుమార్, | 94918 38982 |
| 2. | 02.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | కొబ్బరిలో అంతర పంటల యాజమాన్యం | డా. బి.వి.కె. భగవాన్, ప్రధాన శాస్త్రవేత్త హెడ్ ఉద్యాన పరిశోధన స్థానం అంబాజీపేట | 73826 33653 |
| 3. | 03.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | సేంద్రియ పద్ధతిలో కూరగాయలు, పండ్ల పెంపకం | డా. కె. రాజేంద్ర ప్రసాద్ శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధన స్థానం, పందిరి మామిడి | 73826 33663 |
| 4. | 04.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | చేపలు మరియు రొయ్యల పెంపకంలో జీవ భద్రత యొక్క ప్రాముఖ్యత | డా. ఎ. దేవివరప్రసాద్ రెడ్డి శాస్త్రవేత్త, కె.వి.కె., వెంకటరామన్నగూడెం | 99666 36318 |
| 5. | 06.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | చీని, నిమ్మలో పూత, పిందె దశలో యాజమాన్యం | డా. ఆర్. నాగరాజు, ప్రధాన శాస్త్రవేత్త హెడ్, వెంకటరామన్నగూడెం | 73825 33671<br>97041 29080 |
| 6. | 07.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | బొప్పాయిలో సమగ్ర సస్యరక్షణ | డా. టి. నాగలక్ష్మి, శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధన స్థానం, అనంతరాజుపేట | 91105 21374 |
| 7. | 08.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | డ్రాగన్ ఫ్రూట్ సాగుపై అవగాహన | శ్రీమతి బి. విమల, శాస్త్రవేత్త ఉద్యాన పరిశోధన స్థానం, అనంతపురము | 94938 31009 |
| 8. | 09.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | జీడి మామిడిలో తేయాకు దోమ యాజమాన్యం | డా. బి. నాగేంద్ర రెడ్డి శాస్త్రవేత్త, జీడిమామిడి పరిశోధన స్థానం, బాపట్ల | 87124 35674 |
| 10. | 13.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | చీని, నిమ్మలో పూత, పిందె దశలో యాజమాన్యం | డా.ఎల్. ముకుందలక్ష్మి సీనియర్ శాస్త్రవేత్త, చీని, నిమ్మ పరిశోధన స్థానం, తిరుపతి | 93471 15175 |
| 11. | 14.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | మామిడిలో మేలైన యాజమాన్య పద్ధతులు | డా. ఆర్. రాజ్యలక్ష్మి, సీనియర్ శాస్త్రవేత్త, మామిడి పరిశోధన స్థానం, నూజివీడు | 94902 83485 |
| 12. | 15.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | ఉల్లిలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు | డా. ఎం. ఠాగూర్ నాయక్ సీనియర్ శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధన స్థానం, మహానంది | 94818 38866 |
| 13. | 16.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | పెరటి తోటల పెంపకం | డా. ఇ. కరుణశ్రీ ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ కె.వి.కె. వెంకటరామన్నగూడెం | 73826 33692 |

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



| | | | | |
|---|---|---|---|---|
| 14. | 17.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | గొర్రెలు మరియు మేకలలో సంభవించే వివిధ వ్యాధుల యాజమాన్యం | డా. పి. మంజరి,<br>శాస్త్రవేత్త<br>కె.వి.కె., పెరియవరం | 89500 39083 |
| 15. | 18.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | మామిడిలో పూత సకాలంలో రావాలంటే చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు | డా. బి.కె.ఎం. లక్ష్మి, సీనియర్ శాస్త్రవేత్త, హెడ్, మామిడి పరిశోధనా స్థానం, నూజివీడు | 99489 77535 |
| 16. | 20.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | చీని, నిమ్మ మొక్కల ఎంపికలో జాగ్రత్తలు | డా. బి. గోవింద రాజులు<br>ప్రధాన శాస్త్రవేత్త, హెడ్<br>కె.వి.కె., పెరియవరం | 94419 37460 |
| 17. | 21.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | సమస్యాత్మక నేలల యాజమాన్యం | శ్రీ పి. రాజశేఖర్<br>శాస్త్రవేత్త<br>కె.వి.కె., పందిరిమామిడి | 85009 26177 |
| 18. | 22.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | పసుపు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు | డా. కె. గిరిధర్<br>సీనియర్ శాస్త్రవేత్త | 98497 27719 |
| 19 | 23.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | టమాట సాగులో చీడపీడల యాజమాన్యం | డా. ఎం.జి బాల హుస్సాని | 81062 20148 |
| 20 | 24.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | మల్లె మరియు లిల్లీ పూల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు | డా. ఎ.వి.డి. దొరజీరావు | 9441331717 |
| 21 | 27.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | చీని, నిమ్మ తోటలలో పొలుసు పురుగు నివారణ | డా. ఎం.కవిత, సీనియర్ శాస్త్రవేత్త హెడ్, ఉద్యాన పరిశోధన స్థానం, పెద్దాపురం | 9440478393 |
| 22 | 28.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | చిలగడదుంపలో రకములు – శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు | డా. కె. మమత<br>సీనియర్ శాస్త్రవేత్త, హెడ్,<br>ఉద్యాన పరిశోధ స్థానం, పెద్దాపురం | 92210 89174 |
| 23 | 29.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | అల్లం సాగులో మెళకువలు | డా. వి. శివకుమార్శాస్త్రవేత్త<br>జీడిమామిడి పరిశోధన స్థానం, బాపట్ల | 73820 24496 |
| 24 | 30.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | జీడి మామిడి తోటల్లో కాపు యాజమాన్యం | డా. కె. ఉమామహేశ్వరరావు<br>శాస్త్రవేత్త, జీడిమామిడి పరిశోధన స్థానం, బాపట్ల | 94404 79511 |
| 25 | 31.12.2021<br>మ. 3 గం.ల నుండి<br>4 గం.ల వరకు | మిరపలో సమగ్రసస్య యాజమాన్యం | డా. బి. తనూజప్రియ<br>సీనియర్ శాస్త్రవేత్త<br>ఉద్యాన పరిశోధన స్థానం, లాం | 94900 83442 |


రైతుల సలహా కేంద్రం,
డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం
వెంకటరామన్న గూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
ఫోన్ : 96180 21200


**"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

# పంట వంగడాల పరిరక్షణ రైతు హక్కుల చట్టం



భారత దేశం ప్రధానంగా వ్యవసాయక దేశం, సుమారు 70 శాతం మంది ప్రజలు ప్రత్యక్షంగా పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశంలో భిన్న జాతులు, సంస్కృతులు, భాషలు, వాతావరణ పరిస్థితులతో పాటుగా, విభిన్నమైన ఆహారపు అలవాట్లు, ఆయా ఆహారపు అలవాట్లకు అనుగుణంగా వివిధ రకాల పంటలు పండించటం ఈ ఉపఖండంలో వేదకాలం నుండి ప్రజలకు అలవాటుగా ఉంది.

హరిత విప్లవానికి మునుపే మన దేశంలో ఎన్నో రకాల పంటలు, పంటల రకాలు సాగులో ఉండి దేశంలో ప్రజలందరి అవసరం మేర దిగుబడులుండేవి.

దేశంలో హరిత విప్లవానికి పూర్వం సాగులో ఉండి, ప్రస్తుతం వాటిని సాగుచేసే సమూహాలను గుర్తించి వాటికి రక్షణ కల్పించాలి. ఆయా వంగడాలను వినియోగంలోకి తీసుకొని రావడానికి, కొన్ని సందర్భాలలో రైతులు లేదా రైతు సమూహాలు స్వతహాగా తయారు చేసుకున్న విత్తనాలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పనిచేసే శాస్త్రవేత్తలు తయారుచేసిన వంగడాలకు వాణిజ్యపరమైన ప్రాముఖ్యత ఉన్నప్పుడు వాటిని అంతర్జాతీయ వాణిజ్యపరమైన హక్కులను కల్పించి వారి హక్కులను సంరక్షించడానికి 2001 సంవత్సరంలో భారత ప్రభుత్వం "పంట వంగడాల పరిరక్షణ రైతు హక్కుల చట్టం" ప్రవేశపెట్టింది. ఈ చట్టం అమలు చేయడానికి 11 నవంబర్ 2005 న భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో "పంట వంగడాల పరిరక్షణ మరియు రైతు హక్కుల ప్రాధికార సంస్థను (పిపివి అండ్ ఎఫ్ఆర్ఏ" స్థాపించింది.

**రైతు హక్కులు : విత్తనములు :** రైతులు తమ విత్తనాలను లేదా ప్రైవేట్ కంపెనీల విత్తనాలనైనా దాచుకొని తిరిగి వాడుకునే వీలు ఈ చట్టము ద్వారా కల్పించబడినది. (సంకరజాతి విత్తనాలను దాచుకొని తిరిగి వాడుకొనే వీలు సాంకేతికపరంగా లేదు). రైతుల తమ పొలంలో పండించిన ఏ విత్తనాన్నైనా ఇతర రైతులతో మార్చుకోవచ్చు. పంచుకోవచ్చు లేదా అమ్ముకోవచ్చు. ఇతర రైతులకు విత్తనాలను అమ్ముకునే, పంచుకునే, మార్చుకునే సమయంలో ఇతరుల రకం పేరు గాని, బ్రాండ్ పేరు గాని, సంస్థ పేరుతో ఉన్న సంచులను గాని వాడరాదు. దేశీయ /విదేశీయ విత్తనాభివృద్ధిలో విత్తనం మొలకెత్తే గుణాన్ని అరికట్టే జన్యువుల (టెర్మినేటర్ జీన్) వాడకాన్ని నిషేధించాలి. రక్షణ పొందిన వంగడాలు 3 సంవత్సరాల తర్వాత కూడా రైతుకి అందకపోతే, రైతు హక్కుల ప్రాధికారిక సంస్థకు ఫిర్యాదు చేసుకోవచ్చు.



"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



సమూహాలకు గుర్తింపు మరియు సత్కారము పొందే అవకాశము ఉంది. దీనికొరకు జాతీయ జన్యునిధిని ప్రత్యేకముగా ఏర్పాటు చేశారు.

**లాభ పంపకము :** రైతు లేదా రైతు సమూహాల వంగడాలను, కొత్త రకం అభివృద్ధి చేయడానికి ఎవరైనా వాడినట్లుగా నమోదు అర్జీలో వ్యక్తపరిస్తే, ఈ కొత్త రకాలు అమ్మడం ద్వారా వచ్చే లాభంలో వాటా పొందే హక్కు రైతులకు కల్పించబడింది. కొత్త రకాల నమోదు అర్జీలో మూల రకాల వివరాలు (పేరు, మూలం, తరాలు, లక్షణాలు, సేకరించిన భౌగోళిక వివరాలు) తప్పనిసరిగా పొందుపరచాలి. లాభంలో వాటా వంతున రైతు హక్కుల ప్రాధికార సంస్థ నిర్ధారిస్తుంది. అలా నిర్ధారించిన సొమ్మును జాతీయ జన్యు నిధి సంస్థ నియమ నిబంధనలకి అనుగుణంగా పంపిణీ చేస్తుంది.

**నష్ట పరిహారము :** రైతు హక్కుల ప్రాధికార సంస్థలో నమోదు చేయబడిన వంగడాలు, నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా పండించినప్పటికీ, చెప్పబడిన దిగుబడి,ఇవ్వనిచో, నియమ నిబంధనలకు లోబడి నష్ట పరిహారము కోరే వీలు రైతులకు ఈ చట్టం కల్పిస్తుంది. నమోదు చేసుకునేటప్పుడు ఎక్కువ దిగుబడి / లాభాలు చూపించి, తరువాత రైతులకు నష్టాలు కలుగుతున్నట్లయితే అటువంటి కంపెనీలు లాభపడటాన్ని ఈ చట్టము అరికడుతుంది.

**నమోదు చేయుట (రిజిస్ట్రేషన్) :** ఒక రకాన్ని ప్రాధికార సంస్థలో నమోదు చేయించడానికి పూర్వ దానికి సంబంధించిన ప్రత్యేకత, సారూప్యత మరియు స్థిరత్వపు పరీక్ష (డస్ పరీక్ష) జరిపి వాటి వివరాలు తప్పనిసరిగా పొందుపర్చాలి. నమోదుకు

**సాంప్రదాయ వంగడాలు :** తామే స్వయంగా పండించి విత్తనముగా అమ్మే హక్కు కేవలం రైతులకు మాత్రమే కల్పించబడినది.

**క్రొత్త వంగడాలు :** రైతులు కూడా, శాస్త్రవేత్తల వలె కొత్త వంగడాలను రూపొందించి నమోదు చేసుకునే వీలు ఈ చట్టము కల్పించింది. దీనికి సంబంధించి రైతులకు ఎటువంటి విద్యార్హతలు అవసరము లేదు.

**సమాజ హక్కులు :** చట్ట ప్రకారం నమోదు కాబడిన రకాల ఉత్పన్నం, వికాసం కొరకు పాలు పంచుకున్న గ్రామం లేదా జన సమూహం కూడా పరిహారం కోరే వీలుంది. భారత దేశంలో ఉండే ఎవరైనా వ్యక్తి, వ్యక్తులు, ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు, గ్రామం తరఫున, ప్రాంతీయ సమాజం తరఫున ఎవ్వరైనా కొత్త రకం వృద్ధిలో పాలు పంచుకుంటే వారు కూడా పరిహారం కోరవచ్చు.

**రాయితీలు / గుర్తింపులు :** రక్షణ పొందడానికి, వాటికి అవసరమైన పరిస్థితులకు, రక్షణ కాలము అయిపోతే తిరిగి పొందడానికి, లాభాలు పొందుటకు పెట్టుకునే అర్జీలు మొదలగు వాటికి సంబంధించి చెల్లించే రుసుముల నుండి రైతులను మినహాయించారు. అయినప్పటికీ, వివాదాల సమయంలో వకీలు రుసుము మరియు ఇతర ఖర్చులను రైతులే భరించవలసి ఉంటుంది. చట్టాల గురించి తెలియక రైతుల ఏమైనా పొరపాట్లు చేసినట్లయితే, వాటిని అమాయకంగా తెలియక చేసిన తప్పులుగా రైతు నిరూపించుకోగల్గినట్లయితే కోర్టువారు విధించే శిక్ష నుండి రైతును మినహాయించే వీలు చట్టములో పొందుపరచబడినది. పంటల వైవిధ్యతను కాపాడుతూ, సాంప్రదాయ రకాలను వృద్ధి పరుస్తూ, అధిక దిగుబడి, రోగ నిరోధకశక్తి కలిగి ఉన్న వంగడాలను అందించే రైతుల లేదా రైతు



"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

అర్హమైన పంటల వివరాలు, వాటి, ప్రజాతి వివరాలను కేంద్ర ప్రభుత్వం తన అధికార రాజపత్రంలో ప్రచురిస్తుంది. వంగడాలను రిజిస్ట్రేషన్ చేయుటకు ఉండవలసిన లక్షణాలు

1. Novelty – నూతనమైన/అసాధారణమైన లేక క్రొత్తదనము కలిగి ఉండుట

2. Distinctness – ప్రత్యేకమైన / స్పష్టమైన / విశిష్టమైన

3. Uniformity – ఏకరీతిగా ఉండుట లేదా సమరూపకత కలిగి ఉండుట

4. Stability – స్థిరత్వము కలిగి ఉండుట

వివిధ పంటలలో డస్ పరీక్షలను నిర్వహించుటకు ప్రాధికార సంస్థ వివిధ రాష్ట్రాలలో డస్ పరీక్షా కేంద్రాలను గుర్తించింది. దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యమేమనగా ప్రాధికార సంస్థ నమోదు చేసుకొనదలచిన రకములకు డస్ విధి విధానాలను అనుగుణంగా పరీక్షించడం జరుగుతుంది. సెక్షన్ 17(1) ప్రకారము కొత్తగా రూపొందించిన వంగడాలకు ఒక స్పష్టమైన పేరు పెట్టాలి. ప్రభుత్వం ఇప్పటివరకు నమోదు చేసిన పంటల (147) వివరాలతో కూడిన పట్టికను మరియు రిజిస్ట్రేషన్ ఫారాలను (నమోదు పత్రాలు) ఆంగ్లములో జతపరచడమైనది.

**పరిరక్షణ కాలము :** అధ్యాయము IV సెక్షన్ 26 (6) ప్రకారము, చెట్టు మరియు తీగ జాతి రకాలను 18 సంవత్సరముల వరకు మరియు ఇతర పంటలను 15 సంవత్సరముల వరకు పరిరక్షించుకొనవచ్చును. దీని వలన 15-18 సంవత్సరముల వరకు ఆయా వంగడాలను వాణిజ్యపరంగా వాడుకునే హక్కు ఉంటుంది.

రిజిస్ట్రేషన్ చట్టము ప్రకారము పుస్తకములో వ్రాసుకొనబడిన ప్రమాణ మరియుయోగ్యతా పత్రిక (Certificate of Registration) సాధికారత, తీగలకు మరియు చెట్లకు 9 సంవత్సరములు మరియు ఇతర పంటలకు 6 సంవత్సరములు కలిగి ఉండును. ఆ గడువును తరువాత తిరిగి పునరుద్ధరించవలసిన అవసరము ఉంటుంది.

## రిజిస్ట్రేషన్ రుసుము వివరాలు

| వ. నెం. | వివరము | | రుసుము (రూ.) |
|---|---|---|---|
| 1. | వాడుకలో ఉన్న రకానికి (సెక్షన్ 5 విత్తన చట్టం - 1966 క్రింద ప్రకటించబడిన వాటికి | | 2,000.00 |
| 2. | కొత్త రకాల / అవసరార్థం | వ్యక్తిగతం<br>విద్యా సంబంధ సంస్థలు<br>వాణిజ్య సంబంధ సంస్థ | 7,000.00<br>10,000<br>50,00,000 |
| 3. | వాడుకలోని రకాలు (సాధారణ అవగాహణ ఉన్న రకాలు : వి.సి.కె.లు) | వ్యక్తిగతం | 7,00,000 |
| 4. | రైతు రకం | ఎలాంటి రుసుము చెల్లించనవసరం లేదు. విద్యా సంబంధ సంస్థలు<br>వాణిజ్య సంబంధ సంస్థలు | 10,00,000<br>50,000.00 |
| 4. | రైతు రకం | ఎలాంటి రుసుము చెల్లించనవసరం లేదు. | |

రైతులు, రైతు సమూహాలు తయారు చేసిన విత్తనాలను ఇతర రైతులు, రైతు సమూహాలు తినడానికి, పండించడానికి వాడుకోవచ్చు. కాని అమ్మకూడదు. రైతులు, రైతు సమూహాలు తయారుచేసిన విత్తనాలను పంట వంగడాల పరిరక్షణ రైతుల చట్టం 2001 క్రింద రిజిస్ట్రేషన్ చేసినపుడు ఆ విత్తనాలు ఇతర రైతులు, రైతు సమూహాలు అమ్మినపుడు విత్తనం యజమానులకు రాజత్వము (రాయల్టీ) ఇప్పించబడును.

**డా. కె.ఎల్. రావు,** కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"





# సమీకృత రైతు సమాచార కేంద్రం టోల్ ఫ్రీ నంబరు 155251 కు రైతుల ప్రశ్నలు - సమాధానాలు

## వ్యవసాయ పంటలు

1. యు. రాజేశ్వర రావు, భగీరధపురం గ్రా., ఎచ్చెర్ల మం., శ్రీకాకుళం జిల్లా, ఫోన్ : 9701459623

**ప్ర. వరి వేసి 80 రోజులయింది ఈనెలు,గింజలు నల్లగా ఏర్పడు తున్నాయి. అక్కడక్కడ కొన్ని తాలు గింజలు వస్తున్నాయి. నివారణ తెలియచేయగలరు.**

జ. వరి పంటలో కంకి నల్లి ఆశించినది. నివారణకు డైకోఫాల్ 5 మి. లీ. లేదా ప్రొఫెనొఫాస్ 2 మి. లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి 15 రోజుల వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయగలరు.

2. సి. హెచ్ అప్పలనాయుడు , కొండకెంగువ గ్రా., రామభద్ర పురం మం., విజయనగరం జిల్లా, ఫోన్ : 9441431844

**ప్ర. వరిలో దుబ్బులపై గోధుమ రంగు మచ్చలు వున్నాయి. దుబ్బులనుండి చెడు వాసన వస్తుంది. నివారణ తెలియ చేయగలరు?**

జ. వరి పంటకు పాము పొడ తెగులు ఆశించినది. నివారణకు హెక్సాకొనజోల్ 2 మి. లీ లేదా ప్రోపికొనజోల్ 1 మి. లీ ఒక లీటర్ నీటిలో కలిపి పంట బాగా తడిచేటట్లు పిచికారీ చేయగలరు.

3. గడ్డం విష్ణు వర్ధన్, ఎర్రమఠం గ్రా., కొత్తపల్లి మం., కర్నూల్ జిల్లా, ఫోన్ : 9963991502.

**ప్ర. 20 రోజుల వయసు గల మినుము పైరులో ఆకులపై చిన్న చిన్న రంధ్రాలు ఏర్పడుతున్నాయి. నివారణ తెలుపగలరు?**

జ. మినుము పంటలో చిత్త పురుగులు ఆశించి నష్టాన్ని కలిగిస్తున్నాయి. నివారణకు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవలెను.

4. గిరిమోహన్, గూడూరు గ్రా. & మం, నెల్లూరు జిల్లా. ఫోన్ : 9493627276.

**ప్ర. మినుము లో పల్లాకు తెగులు తట్టుకొని మంచి దిగుబడినిచ్చే రకాలు తెలుపగలరు?**

జ. రబీ పంట కాలంలో పల్లాకు తెగులు తట్టుకొనే LBG-752,LBG-645,TBG-104,GBG-1 మొదలగు రకాలు సాగు చేసుకోవచ్చును.

5. పేరు:గొల్ల రాము, లక్ష్మనపల్లి గ్రా., సెట్టూరు మం., అనంతపురం జిల్లా. ఫోన్ : 9346103347.

**ప్ర. వరిలో ఆకులు తెల్లగా గీరినట్లుగా ఉన్నాయి. నివారణ తెలియచేయగలరు?**

జ. కుదురుకు 2 పురుగులు లేదా 2 నష్టపోయిన ఆకులు గమనించినట్లయితే సస్య రక్షణ చర్యలు చేపట్టాలి.నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చెయ్యాలి.

6. రాధాకృష్ణ, కమలాపురం గ్రా., పెడన మం., కృష్ణా జిల్లా. ఫోన్ : 9440191699.

**ప్ర. వరిలో మెడ విరుపు తెగులు ఎలా నివారించాలి?**

జ. వరి పంటలో మెడవిరుపు తెగులు నివారణకు ఐసోప్రో థయోలిన్ 1.5 మి.లీ ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేసుకోవలెను.

7. తిరుపతయ్య, పసలపాడు గ్రా., బేస్తవారిపేట మం., ప్రకాశం జిల్లా. ఫోన్ : 9701116105.

**ప్ర. ప్రత్తి పంటలో కాయలు రాలిపోతున్నాయి. నివారణ తెలుపగలరు?**

జ. ప్రత్తిలో బోరాన్ ధాతు నివరణకు బోరాక్స్ (సోడియం టెట్రా బోరేట్) 1-1.5 గ్రా.లీటరు నీటికి చొప్పున కలిపి వారం రోజుల వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి.

8. కృష్ణ , జమ్మిడిపేట గ్రా., లక్కవరపుకోట మం., విజయనగరం జిల్లా. ఫోన్ : 7799539653

**ప్ర. మొక్కజొన్న మొలిచి 85 రోజులైంది. పూతకు ముందు కాండముపై పాము పొడ మాదిరి మచ్చలు కనపడుతున్నాయి. నివారణ తెలుపగలరు?**

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**



జ. పైరు పై కార్బెండిజమ్ 1 గ్రా. లేదా ప్రోపికోనజోల్ 1 మి. లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలుపుకొని 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలి.

9. కొండలరావు, కదిరిముంతన గ్రా., శాంతిపురం మం., చిత్తూరు జిల్లా. ఫోన్ : 9676890894

**ప్ర. రబీలో కంది పంటను సాలుకు సాలుకు మధ్య ఎంత దూరంలో విత్తుకోవాలి మరియు ఎంత విత్తనం అవసరం తెలుపగలరు?**

జ. రబీ లో వర్షాధారంగా పండించే పంటలో సాలుకు సాలుకు మధ్య మొక్కకు మొక్కకు మధ్య 45×15 సె.మి దూరం లో విత్తుకోవాలి.ఎకరానికి 6-8 కేజీల విత్తనం అవసరం.

10. కే.గురుస్వామి, లింగంబోడు గ్రా., అవుకు మం., ఫోన్ : 9502443310

**ప్ర. జొన్న పంట వేసి 40 రోజులైంది. ఆకులపై వరుసలలో గుండ్రని రంధ్రాలు వున్నాయి. అక్కడక్కడ మొవ్వు చనిపోయి తెల్లకంకి వస్తుంది. నివారణ తెలియచేయగలరు?**

జ. జొన్నలో మొవ్వుతొలుచు పురుగు నివారణకు ఎకరానికి కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు 4 కేజీలు ఆకు సుడులలో వేసుకోవాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి.

## ఉద్యాన శాఖ :

1. కె. మహీంద్రా, కమలాపురం గ్రా., డోన్ మం., కర్నూల్ జిల్లా. ఫోన్ : 8688622378

**ప్ర. ఉల్లి పంటలో ఆకుల కొనలు ఎండిపోతున్నాయి నివారణ తెలియచేయగలరు?**

జ. ఆకుల కొనలు తామర పురుగులు ఆశించడం వలన ఎండిపోతున్నాయి. నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేసుకోవలెను.

2. చిన్నయ్య, సింగరపల్లి గ్రా., బేస్తవారిపేట, ప్రకాశం జిల్లా. ఫోన్ : 8096898131.

**ప్ర. మిరప పైరులో పురుగు ఆశించడం వలన పూత రాలిపోతున్నది. నివారణ సూచించండి?**

జ. పూత పురుగు నివారణకు క్వినాల్ ఫాస్ 2 మి.లీ. లేదా నోవాల్యురాన్ 1 మి.లీ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయగలరు.

3. ప్రసాద్, కనకనమిట్ల గ్రా., చిన్నారికట్ల మం., ప్రకాశం జిల్లా. ఫోన్ : 8712366708

**ప్ర. జామలో ఆకులు, కాయలు రాలిపోతున్నాయి, నివారణ తెలియచేయగలరు?**

జ. జామలో పిండి నల్లి నివారణకు డైమిథోయేట్ 2 మి. లీ లేదా ఎసిఫేట్ 1 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

4. పి. వెంకటరమణ, భోగోళ్ళు గ్రా., భోగోళ్ళు మం., నెల్లూరు జిల్లా. ఫోన్ : 9440568615.

**ప్ర. 6 సంవత్సరాల వయస్సుగల బత్తాయి చెట్లలో గోళీ గుండు సైజులో వున్న పిందెలు రాలుతున్నాయి. నివారణ తెలియచేయండి?**

జ. 10 పి.పి.యం 2-4 డి. మందును ఒక గ్రాము 100 లీటర్ల నీటిలో లేదా 1 మి.లీ. ప్లానోఫిక్స్ 4.5 లీటర్ల నీటిలో కలిపి పూత సమయంలో ఒక మారు, పిందె గోళీ గుండు సైజులో వున్నపుడు ఇంకొక మారు కోతకు రెండు నెలల ముందు పిచికారీ చేయాలి.

5. బి. సోమ శేఖర్, అలసంద గుట్ట, ఆదోని మం., కర్నూల్ జిల్లా. ఫోన్ : 6303153137.

**ప్ర. టమాట పంటలో ఆకులు, కాండం మరియు కాయలపై గోధుమ రంగు మచ్చలు వచ్చాయి. నివారణ తెలపండి?**

జ. టమాట పంటలో బాక్టీరియాఆకు మచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా/ స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రా. మందులను 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవలెను.

6. శ్రీనివాస రెడ్డి, కాశరబాద గ్రా., చందర్లపాడు మం., కృష్ణా జిల్లా, ఫోన్ : 9640939816.

**ప్ర. పసుపు పంటలో దుంపలు కుళ్ళి మెత్తబడుతున్నాయి. నివారణ తెలుపగలరు?**

జ. పసుపులో దుంప కుళ్ళు నివారణకు కాఫర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటిలో కలిపిన మందు ద్రావణాన్ని మొక్కల మొదళ్ళలో పోయడం ద్వారా తెగులు నివారించవచ్చు.

7. పద్మ , తమ్మమ్ గ్రా., రాపూరు మం., నెల్లూరు, ఫోన్ : 9502675497.

**ప్ర. నిమ్మతోటలో తామర పురుగుల ఉధృతి ఎక్కువగా వుంది. నివారణ చర్యలు తెలియచేయగలరు?**

జ. నిమ్మతోటలో తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 2 మి. లీ లేదా స్పైనోసాడ్ 0.4 మి. లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**



# సమీకృత రైతు సమాచార కేంద్ర వాట్సప్ నెంబర్లకు వచ్చిన రైతుల సందేహాలు - సమాధానాలు

83310 56028
83310 56149
83310 56150
83310 56152
83310 56153
83310 56154



1. రాజులపాటి శివ, అయ్యాంకి గ్రా., మొవ్వ మం., కృష్ణా జిల్లా. ఫోన్ : 9494496965

**ప్ర. వరి పంటలో ఆకులు ఎండిపోతున్నాయి, నివారణ తెలుపండి?**

జ. వరి పైరుపై బిఎల్‌బి నివారణకు మ్యూరేట్ ఆఫ్ పోటాష్ 20 కిలోలు చొప్పున ఒక ఎకరం పైరుకు వేసుకోవాలి.



2. పైడి రాజు, సోముపురం గ్రా., రామభద్రపురం మం., విజయనగరం. ఫోన్ : 7729083343

**ప్ర. వంగ పంటలో ఆకులు ఎండిపోతున్నాయి మరియు కాయలు కుళ్లిపోతున్నాయి నివారణ తెలుపండి?**

జ. వంగలో ఆకుమాడు మరియు కాయకుళ్ళు తెగులు ఆశించింది. నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును లీటరు నీటికి 3 గ్రా. ల చొప్పున కలిపి పైరుపై 10 రోజుల వ్యవధితో 2-3 సార్లు ఉదయం లేదా సాయంత్రం సమయంలో పిచికారీ చేసుకోవాలి.



3. బెస్త రవికుమార్, గోసేపల్లి గ్రా., ధోనె మం., కర్నూలు జిల్లా. ఫోన్ : 9441087759

**ప్ర. బంతి పంటలో ఆకులపై మచ్చలు కనిపిస్తున్నాయి పూలు మొగ్గలు గోధుమ రంగుకు మరి ఎండిపోతున్నాయి నివారణ తెలుపండి?**

జ. బంతి పైరుపై తామర పురుగు నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఇమిడాక్లోరోప్రిడ్ 0.3 మి.లీ. మందులలో ఏదైనా ఒకదానిని లీటరు నీటికి చొప్పున కలుపుకొని పైరు అంతా తడిసేటట్లుగా పిచికారీ చేసుకోవాలి.



4. శిరీష, జమ్మూవారిపాలెం గ్రా., బంగారుపాలెం మం., చిత్తూరు జిల్లా. ఫోన్ : 7901597907

**ప్ర. ద్రాక్ష పంటలో ఆకులు ఎండిపోతున్నాయి నివారణ తెలుపండి?**

జ. ద్రాక్షలో సూక్ష్మ పోషక లోపం ఉన్నది నివారణకు లీటరు నీటికి 5 గ్రాముల ఫార్ములా -4 మరియు ఆకుమచ్చ తెగులు నివారణకు లీటరు నీటికీ సాఫ్ 2.5గ్రాములు కలిపి పిచికారీ చేయవలెను.



5. హరికృష్ణ నాయక్, గుండలపట్టు గ్రా., పాములపాడు మం., కర్నూల్ జిల్లా. ఫోన్ : 7416040425

**ప్ర. పసుపు పంటలో ఆకుల పై పెద్ద పెద్ద మచ్చలు ముదురు గోధుమ రంగులో ఉన్నాయి. నివారణ తెలుపండి?**

జ. పసుపులో తాటాకు మచ్చ తెగులు నివారణకు మచ్చలు ఉన్న ఆకులు తొలగించి కాల్చి వేయాలి. అలాగే లీటర్ నీటికి 1 గ్రామ్ కార్బెండిజమ్ లేదా 2.5 గ్రామ్ మ్యాంకొజబ్‌ను కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేసుకోవాలి.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**





6. దినకర్ చౌదరి, కదిరి మంగళం గ్రా., వడమలపేట మం., చిత్తూరు జిల్లా. ఫోన్ : 9392830321

**ప్ర. జామ పంటలో కాయలు కుళ్లిపోతున్నాయి. నివారణ తెలుపండి?**

జ. జామలో పండు ఈగ నివారణకు పిందె దశ దాటిన నాటి నుండి మిథైల్ యూజినాల్ ఎరలను 6-8 చొప్పున ఒక ఎకరానికి అమర్చి నెలకొక సారి మార్చుకోవలెను. ఈగ ఉధృతి ఎక్కువగా ఉంటే 1లీటరు నీటికి 100 గ్రాముల బెల్లం లేదా పులిసిన గంజి మరియు 5 మి.లీ మలాథియాన్ కలిపి మట్టి పాత్రల్లో పోసి తోటల్లో అమర్చవలెను.



7. ప్రకాష్ రెడ్డి, చిన్న హుల్తీ గ్రా., పత్తికొండ మం., కర్నూలు జిల్లా. ఫోన్ : 8121908881

**ప్ర. ప్రత్తి పంటలో పూత మరియు పిందెలు రాలిపోతున్నాయి. నివారణ తెలుపండి?**

జ. ప్రత్తి మొక్కలపై గూడ, పూత, పిందెలు మరియు కాయలు రాలటం బోరాన్ పోషక లోపం దీని నివారణకు 1.5 గ్రాముల బోరాక్స్ లేదా బోరిక్ ఆమ్లంను ఒక లీటరు నీటిలో కరిగించి పిచికారీ చేయాలి. మల్టికె 2 కిలోలు, సూక్ష్మ పోషకాలు ఫార్ములా-4 ను 1 కిలోను ఒక ఎకరమునకు సరిపడా నీటితో కలిపి వారం రోజుల వ్యవధిలో 4 సార్లు పిచికారీ చేసుకోవాలి.



8. ఆళ్ల రాజశేఖర్, వెలుగొండ గ్రా., కలిగిరి మం., నెల్లూరు జిల్లా. ఫోన్ : 9441306044

**ప్ర. చిక్కుడు పాదులో ఆకులు సగం సగం ఉన్నాయి ఆకులు పై పురుగు ఉంది. నివారణ తెలుపండి?**

జ. చిక్కుడు పైరుపై నామాలపురుగు నివారణకు క్వినాల్ ఫాస్ 2 గ్రా లేదా ప్రొఫెనోఫాస్ 2 మి. లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి.



9. హుస్సేన్, బెంటగుంట గ్రా., కౌతాళం మం., కర్నూలు జిల్లా. 9391991422

**ప్ర. ఉల్లి పంటలో గడ్డలు కుళ్లిపోతున్నాయి. నివారణ తెలపండి?**

జ. ఉల్లిలో గడ్డలు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా ఒక లీటర్ నీటికి చొప్పున కలుపుకొని మొక్కల దగ్గర వేర్లు తడిచేలా పోయవలెను.



10. సోమశేఖర్, అలసంద గుత్తి, ఆదోని, కర్నూలు. ఫోన్ : 6303153137

**ప్ర. టమోటా పంటలో కాయలపై ఆకులపై చిన్న చిన్న నలుపు గోధుమ రంగు మచ్చలు ఉన్నాయి. నివారణ తెలుపండి?**

జ. బాక్టీరియా ఆకు మచ్చ తెగులు నివారణకు లీటరు నీటికి కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా మరియు స్ట్రెప్టోసైక్లిన్ 0.1గ్రా చొప్పున కలిపి 15 రోజుల వ్యవదిలో 2 సార్లు పిచికారీ చేసుకోవాలి. టమాటో పంటలో శనగపచ్చ పురుగు నివారణకు ఫ్లూబెండమైడ్ 0.2 మి. లీ లేదా నోవాల్యూరాన్ 1 మి.లీ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయవలెను.

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# సమీకృత రైతు సమాచార కేంద్రానికి రైతులు తరచూ అడిగే ప్రశ్నలు

**1. పెసర పంటలో ఆకులపై రంధ్రాలు కనిపిస్తున్నాయి. నివారణ తెలపండి?**

జ. పెసర పంటలో చిత్త పురుగులు నివారణకు క్లోరోపైరిఫాస్ 2.5 మి. లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి. లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయవలెను.

**2. మిరప పంటలో మొక్కలు ఎండిపోతున్నాయి. నివారణ తెలపండి?**

జ. మిరప పంటలో వేరు కుళ్ళు తెగులు వల్ల మొక్కలు ఎండి పోతున్నాయి. దీని నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రాలీటరు నీటికి చొప్పున కలిపి మొక్కల మొదళ్ళ దగ్గరపోయాలి. వారం రోజుల తరువాత కార్బండిజం 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పైన చెప్పిన విధంగా మొక్కల మొదళ్ళ దగ్గర పోయాలి.

**3. టమాటా పంటలో ఆకులపై బూజు మచ్చలు ఉన్నాయి. నివారణ తెలుపండి?**

జ. టమాటాలో బూజు తెగులునివారణకు అజాక్సీస్ట్రోబిన్, టెబ్యుకోనజోల్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

**4. బంతి పంటలో మొక్కలు ఎండిపోతున్నాయి. నివారణ తెలుపండి?**

జ. బంతిలో కుళ్ళు తెగులు నివారణకు కార్బెండిజమ్ 1 గ్రా లేదాకాపర్ ఆక్సీ క్లోరైడ్ ఏ3 గ్రాఒక లీటరు నీటికి చొప్పున కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు మొక్కల మొదళ్ళు దగ్గర పోయాలి.

**5. చిక్కుడు పంటలో పూత ఎండిపోతుంది మరియు ఆకులు పైకి ముడుచుకుంటున్నాయి. నివారణ తెలుపండి?**

జ. చిక్కుడులో తామర పురుగు మరియు పేనుబంక నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి.

**6. వరి పంటలో ఆకులు చివర పసుపు రంగుకు మారి మాడిపోతు న్నాయి. నివారణ తెలుపండి?**

జ. వరిలో పోటాషియం లోప నివారణకు ఒక ఎకరానికి పోటాష్ (MOP) 20 కేజీలు బురద పదునులో వేసుకోవలెను.

**7. వేరుశనగ పంటలో మొక్కల వడిలిపోయి, చనిపోతున్నాయి. నివారణ తెలుపండి?**

జ. వేరుశనగ పంటలో వేరుకుళ్లు తెగులు నివారణకు 1 లీటరు నీటికి కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా చొప్పున కలుపుకొని వేర్లు తడిచేటట్టు మొక్క మొదల్లో పోయాలి.

**8. గేదెకి పొదుగువాపు వ్యాధి వచ్చినది. నివారణ తెలుపగలరు?**

జ. డైక్రిస్టిసిన్ 2.5 గ్రా. మరియు మెలోనిక్స్ 15 మి.లీ ఇంజక్షన్స్ కలిపి కండరానికి చేయించవలెను.

**9. కంది పంటలో పూత పురుగు ఉంది.నివారణ తెలపండి?**

జ. కంది పంటలో పూత పురుగు నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా లేదా మోనోక్రొటోఫాస్ 1.6మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి.

**10. జామ పంటలో కాయలు కుళ్లిపోతున్నాయి. నివారణ తెలుపండి?**

జ జామలో పండు ఈగ నివారణకు పిందె దశ దాటిన నాటి నుండి మిథైల్ యూజినాల్ ఎరలను 6-8 చొప్పున ఒక ఎకరానికి అమర్చుకోవాలి. ఈగ ఉధృతి ఎక్కువగా ఉంటే 1 లీటరు నీటికి 20 గ్రాముల బెల్లం మరియు మొనోక్రోటోఫాస్ 2 మి.లీ కలిపి మట్టి పాత్రల్లో పోసి తోటల్లో అమర్చవలెను.

**11. దొండ పైరు లో ఆకులు పండు బారి ఎండి పోతున్నాయి. నివారణ తెలుపగలరు?**

జ. పైరుకు బూజు తెగులు ఆశించినది. నివారణకు మాంకోజెబ్, మెటలాక్సిల్ కలిసిన మందును 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయవలెను.

**12. చామంతి లో ఆకులపై చారలు ఏర్పడి ఎండి పోతున్నాయి. నివారణ చర్యలు తెలియచేయండి?**

జ. ఇది రసంపీల్చే పురుగులు ఆశించిన లక్షణాలు. నివారణకు ఏసిటామిప్రిడ్ ఏ 0.3 గ్రా. లేదా ఇమిడాక్లొరోప్రిడ్ 0.5 మి. లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవలెను.

**13. ప్ర: వంగ పైరులో కాయలు పిందె దశలోనే పసుపు రంగులోకి మారి కుళ్ళి పోతున్నాయి. నివారణ తెలుప గలరు?**

జ: వంగ లో కాయ కుళ్ళు తెగులు నివారణకు మాంకోజెబ్, కార్బెండిజమ్ 2.5 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి పైరు పై 10 రోజుల వ్యవధితో 2-3 సార్లు ఉదయం లేదా సాయంకాల సమయం లో పిచికారీ చేయాలి.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**



TOLL FREE NUMBER 155251

రైతు భరోసా కేంద్రము
వ్యవసాయ మరియు అనుబంధ శాఖల
సమీకృత రైతు సమాచార కేంద్రము
గన్నవరం

ICC

Andhra Pradesh Government

# రైతుల స్పందన

జామ తోటలో పిండి నల్లి పురుగు నివారణ కోసం సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సలహా మేరకు ఒక లీటరు నీటికి 1.5 గ్రాముల చొప్పున ఎసిఫేట్ మందును కలిపి పిచికారి చేయగా మంచి ఫలితం కనబడింది. సమీకృత రైతు సమాచార కేంద్రం వారికి నా ధన్యవాదములు.

జి. శంకర్‌రెడ్డి
7330723479
రాచగుళ్ళపాడు గ్రా.,
కనిగిరి మం.,
ప్రకాశం జిల్లా

యం. పరందామయ్య
8985975127
పెద్దపరియ గ్రా.,
వాజిలి మం.,
నెల్లూరు జిల్లా

(చీనీ) బత్తాయి తోటలో జింక్ మరియు ఇనుము ధాతువుల లోప నివారణ చర్యకై సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సలహా మేరకు ఒక్కొక్క చెట్టుకు 50 కేజీల దిబ్బ ఎరువు మరియు 150 గ్రాముల జింక్ సల్ఫేట్ మరియు 100 గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్ చొప్పున వేయగా సత్ఫలితం కనిపించింది. వారిచ్చిన సూచన ఎంతో ఉపయోగపడింది. వారికి నా కృతజ్ఞతలు.

వరి మడిలో ఎండాకు తెగులు నివారణ (బిఎల్‌బి) కోసం సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సూచన మేరకు 20 కేజీల (MOP) ని మ్యూరెట్ ఆఫ్ పోటాష్‌ను ఒక ఎకరమునకు అదనంగా వేశాను. అలా చేయగా సత్ఫలితం కనిపించింది. సమీకృత రైతు సమాచార కేంద్రం వారికి ధన్యవాదములు.

జి. యర్రనాయుడు
8985647126
తూటిపల్ల గ్రా.,
మాకవారిపాలెం మం.,
విశాఖపట్టణం జిల్లా

యన్ బాబూరావు
9440404563
బెల్లవారిపాలెం గ్రా.,
నాగవరం మం.,
గుంటూరు జిల్లా

బొప్పాయి తోటలో "త్రిప్స్" తామరపురుగు నివారణ చర్య కోసం సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సలహా మేరకు ఒక్క లీటరు నీటికి ఫిప్రోనిల్ మందును 2 మి.లీ. చొప్పున కలిపి పిచికారి చేయగా పురుగు ఉధృతి తగ్గి సత్ఫలితం కనబడింది. సమాచార కేంద్రం వారికి నా ధన్యవాదములు.

ఉల్లి పంటలో ఉల్లి గడ్డ యొక్క నాణ్యత మరియు సైజు వృద్ధి కొరకు సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సూచన మేరకు ఒక ఎకరమునకు 50 కేజీల సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (SOP) ఎరువును వేయగా దిగుబడిలో మంచి ఫలితం కనిపించింది. సమాచార కేంద్రం వారికి నా కృతజ్ఞతలు.

మల్లెల డేవిడ్ రాజు
9676028211
పంచలింగాల గ్రా.,
కర్నూలు మం.,
కర్నూలు జిల్లా

నిట్ట రవిరాజు
9550807976
వేంపాడు గ్రా.,
ద్వారకా తిరుమల మం.,
పశ్చిమ గోదావరి జిల్లా

బంతి పూల తోటలో పొగాకు లద్దె పురుగు ఉధృతి నివారణ చర్యకై సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సలహా మేరకు ఎమామెక్టిన్ బెంజోయేట్ మందును 100 గ్రా. చొప్పున 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయగా పురుగు ఉధృతి తగ్గి మంచి ఫలితం కనిపించింది. సమాచార కేంద్రం వారికి నా ధన్యవాదములు.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# ఉత్తమ సేవలందిస్తున్న ఆర్‌బికె సిబ్బంది



**డి. రేణుక**
గురవం గ్రా., రాజాం మం.,
శ్రీకాకుళం జిల్లా



**కె. రామ్‌నాయుడు**
కడమల గ్రా., మెంటాడ మం.,
విజయనగరం జిల్లా



**బి. జ్యోతి**
వి. మాడుగుల-2 గ్రా.,
వి. మాడుగుల మం., విశాఖపట్టణం జిల్లా



**జి. దుర్గాభవాని**
చొడవరం గ్రా., రామచంద్రాపురం మం.,
తూర్పు గోదావరి జిల్లా



**ఎ. హరికృష్ణ**
అగ్రహార గోపవరం గ్రా.,
గణపవరం మం., పశ్చిమగోదావరి జిల్లా



**కె. విజయ్‌మోహన్**
పెదకోమెర గ్రా, గంపలగూడెం మం.,
కృష్ణా జిల్లా



**యం. అలివేలుమంగ**
కొత్తూరు గ్రా., మాచర్ల మం.,
గుంటూరు జిల్లా



**పి. ప్రసన్న**
కొత్తూరు గ్రా., బల్లికురవ మం.,
ప్రకాశం జిల్లా



**మొగులూరు భారతి**
మహమ్మదాపురం గ్రా.,
పొదలకూరు మం.,
నెల్లూరు జిల్లా



**వి. అనిల్ కుమార్ రెడ్డి**
టి.సి. అగ్రహారం, వడమలపేట మం.,
చిత్తూరు జిల్లా



**ఎల్. లక్ష్మీనారాయణ**
ఓబనపల్లి-1 గ్రా.,
రైల్వే కోడూరు మం., కడప జిల్లా



**యం. సాల్మన్**
బాచేపల్లి గ్రా&., ఆళ్ళగడ్డ మం.,
కర్నూలు జిల్లా



**పి. భార్గవి**
హనిమిరెడ్డిపల్లి గ్రా.,
బెళుగుప్ప మం.,
అనంతపురం జిల్లా



శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి
గౌ. ముఖ్యమంత్రి వర్యులు, ఆంధ్రప్రదేశ్.



శ్రీ కురసాల కన్నబాబు
వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్

# నాణ్యతలో రాజీ లేదు నకిలీల బెడద లేదు

# రైతన్నకు తోడుగా రైతు భరోసా కేంద్రాలు



## రైతు ముంగిటకే

- రైతుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, మరియు పురుగు మందుల సరఫరా
- ప్రభుత్వ నాణ్యతా పరీక్షా కేంద్రాల్లో ముందుగా పరీక్షించి నాణ్యమైనవిగా నిర్ధారించిన తర్వాతే అమ్మకానికి లభ్యం
- మార్కెట్ ధరకు లేదా అంతకంటే తక్కువ ధరకు రైతు భరోసా కేంద్రాలలో లభ్యత
- ప్రైవేట్ దుకాణాల మాదిరిగా లింకు ప్రోడక్ట్స్ కొనాల్సిన అవసరం ఉండదు.
- ప్రముఖ సంస్థల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లభ్యం.
- ప్రతీ కొనుగోలుకు రశీదు పొందవచ్చు







ప్రభుత్వ పరీక్షా కేంద్రాలలో నాణ్యతా పరీక్షలు

**మన రాష్ట్ర ప్రభుత్వం**
విత్తనం నాటిన దగ్గర నుండి విక్రయం వరకు ఎదురయ్యే ప్రతీ సమస్యకు భాధ్యతతో కూడిన పరిష్కారాలు చూపిస్తూ **రైతుకి ఇస్తుంది నిజమైన భరోసా**









ధృవీకరించిన నాణ్యమైన ఉత్పాదకాల అమ్మకం

మరింత సమాచారం కోసం 155251 కు కాల్ చెయ్యండి లేదా మీ దగ్గర లో వున్న RBK ను సంప్రదించండి.